

16వ పేజీలో...

## మనం రాజ్యాంగం ప్రకారం నడుచుకోవాల్సిందే

- జస్టిస్ ఈవీ వేణుగోపాల్


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

ఆదివారం 28, జనవరి 2024 16 పేజీలు




# సంపద.. సృష్టిస్తాం

## సృష్టించిన సంపదను ప్రజలకు పంచుతాం

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

- బీఆర్ఎస్‌కు దిమ్మ తిరిగే విధంగా మరో రెండు గ్యారెంటీల అమలు
- ప్రశ్నా పత్రాలు లీక్ కాకుండా పారదర్శకంగా ఉద్యోగ నియామకాలు
- రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు చేస్తున్నాం
- తెలంగాణ ప్రజల కలలు ఆకాంక్షలు నిజం చేస్తాం
- మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట


2 లో..


16 లో..

# జిల్లా ప్రధాన ఆసుపత్రికి అనుసంధానంగా ఆరోగ్య కేంద్రాలు

- నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తిచేయాలి
- కార్పొరేట్ స్థాయిలో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు
- వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి
- మంచుకొండ శంకుస్థాపన సభలో మంత్రి తుమ్మల

రఘునాథపాలెం ప్రభాతవార్త, జనవరి 27:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలు నిర్మించి పేదలకు మెరుగైన వైద్యసేవలను అందించడం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్,చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రఘునాథపాలెం మండలం మంచుకొండలో రు.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులకు శనివారం సాయంత్రం శంకుస్థాపన చేశారు.



# కూరాకులపై నెగ్గిన అవిశ్వాసం

- వివి పాలెం సొసైటీలో సమావేశం
- అవిశ్వాసాన్ని ప్రవేశపెట్టిన డైరెక్టర్లు
- గైర్హాజరైన ఛైర్మన్ మరో డైరెక్టర్
- 30వ తేదీ వరకు ఫలితం నిలిపివేత

రఘునాథపాలెం మండలం వి. వెంకటాయపాలెం సొసైటీ ఛైర్మన్ కూరాకుల నాగభూషయ్యపై శనివారం అవిశ్వాసం ప్రవేశపెట్టారు. సొసైటీ పరిధిలోని మొత్త 13 మంది డైరెక్టర్లలో 11మంది ఈ సమావేశానికి హాజరయ్యారు. జిల్లా సహకారశాఖ అధికారి ఈ నెల 11వ తేదీన జారీచేసిన నోటీసు ఉత్తర్వులో మొత్తం డైరెక్టర్లు సమావేశానికి హాజరు కావాలని పేర్కొన్నారు. ఈ మేరకు సమావేశానికి హాజరైన వారిలో ఛైర్మన్‌తో పాటు మరో డైరక్టర్ గైర్హాజరయ్యారు. మిగిలిన 11మంది డైరెక్టర్లతో కలిపి సమావేశం నిర్వహించి నాగభూషయ్య పై అవిశ్వాస అస్త్రాన్ని ప్రకటిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

# రాబోయే పార్లమెంట్ ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలి

రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని డీఐజీ (ఎస్‌బీఐ) సుమతి ఐపీఎస్ అధికారులకు సూచించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పనిచేసే పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు నిషేధిత మావోయిస్టుల కదలికలపై సమాచారాన్ని సేకరిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.


16వ పేజీలో...


3వ పేజీలో...

# జిల్లాలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ల బదిలీలు

ఐజీపీ తరుణ్ జోషి ఉత్తర్వులు జారీ


9 లో..

# గ్రంథాలయాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్

# సంపద సృష్టిస్తాం

మధిర టౌన్,ప్రభాతవార్త:
బీఆర్ఎస్‌కు దిమ్మ తిరిగే విధంగా మరి కొద్ది రోజుల్లో రెండు గ్యారెంటీలను అమలు చేయబోతున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శనివారం ఖమ్మం జిల్లా మధిర మండలం బయ్యారం, నిధానపురం, చిలుకూరు గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆవాక్కులూ చవాక్కులు పేల్చుతున్న బీఆర్ఎస్ నాయకులకు మరో రెండు గ్యారంటీలు అమలు చేసి దిమ్మ తిరిగే సమాధానం కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వబోతున్నదని వెల్లడించారు. రాష్ట్రంలో ఉద్యోగ నియామకాల కోసం టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళన మొదలైందన్నారు. చైర్మన్‌తో పాటు కమిటీ సభ్యుల నియామకం పూర్తి చేశామని, ఎన్నికల ముందు జాబ్ క్యాలెండర్ ప్రకటించిన విధంగానే ఉద్యోగాల నియామకం చాలా పారదర్శకంగా, ప్రశ్న పత్రాలు లీకు కాకుండా పకడ్బందీగా చేపడతామని చెప్పారు. అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని మహిళలకు కల్పించామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 10 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేశారని చెప్పారు. గత పది సంవత్సరాలుగా మెరుగైన వైద్యం అందక ఇబ్బందులు పడుతున్న పేదలకు రాజీవ్ ఆరోగ్యశ్రీ సాయాన్ని రూ.10లక్షలకు పెంచామన్నారు. సంపద సృష్టించడానికి ప్రజా ప్రభుత్వంలో ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం ప్రణాళిక బద్ధంగా ప్రణాళికలు తయారు చేసి ప్రజల ముందు పెడతామన్నారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధిలో భాగంగా వ్యవసాయం, ఇరిగేషన్, ఐటీ, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి పాటు పడతామని వివరించారు. విద్యా, వైద్యం, ఉద్యోగ, ఉపాధి, మౌళిక సదుపాయాల కల్పనకు ఇందిరమ్మ రాజ్యం ప్రజాపాలనలో పెద్ద పీట వేశామన్నారు. ధనిక రాష్ట్రాన్ని గత పాలకుల చేతుల్లో పెడితే అప్పుల పాలు చేసిందన్నారు. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక ఆరాచకంపై అసెంబ్లీలో శ్వేతపత్రం విడదుల చేసి ప్రజలకు వాస్తవ విషయాలు చెప్పామన్నారు. గత ప్రభుత్వం రాష్ట్ర సంపదను లూటీ చేసి లక్షల కోట్లు అప్పుల భారం మోపినప్పటికీ, అప్పుల్లో కూరుకుపోయిన ఈ రాష్ట్రాన్ని గట్టెక్కించడానికి మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. ప్రజల పన్నులతో వచ్చే ప్రతి పైసా ప్రజలకే పంచుతామని, ఎన్నికల్లో ప్రకటించిన విధంగా 6 గ్యారంటీలు తప్పనిసరిగా అమలు చేస్తామన్నారు. కొట్లాడి కోరి తెచ్చుకున్న తెలంగాణ ప్రజల కలలు నిజం చేయడానికి రాష్ట్రంలో ఉన్న వనరులతో సంపద సృష్టించి, సృష్టించిన సంపదను ప్రజలకు పంచుతామన్నారు. గత ప్రభుత్వంలో మంత్రులు పర్యటన సందర్భంగా విపక్ష నాయకులను పోలీస్ స్టేషన్‌లో బంధించే వాళ్లని ఇప్పుడు ఆ పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వంలో లేదన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే వాళ్ళు ఉండాల, ప్రతిపక్షాలు ఉండాల, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రజల సమస్యలను ప్రస్తావించడానికి ప్రతి పక్షాల కోసం ధర్నా చౌక్‌ను తెరిపించామన్నారు. ప్రజాస్వామ్యాన్ని గౌరవించడం అంటే ఇదే అని పేర్కొన్నారు. ప్రభుత్వంలోని ప్రతి సంస్థ, వ్యవస్థ, ప్రతి అధికారి ప్రజలకు జవాబుదారీగా ఉండాలని, ప్రతి పౌరుడు ఇవన్నీ నా కోసమే అనే భావన కల్పించే విధంగా ప్రజాపాలన అందిస్తామన్నారు. పెత్తందారి పోకడలతో కాకుండా ప్రజలకు జవాబుదారీగా పనిచేయడమే ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజాపాలన ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజలకు ఉన్నటువంటి స్వేచ్ఛను గత ప్రభుత్వం హరించడంతో భయం భయంగా నియంతృత్వ పాలన సాగించిన గత ప్రభుత్వానికి చరమగీతం పాడి మార్పు కోరుకున్న ప్రజలు ప్రజా ప్రభుత్వం తెచ్చుకున్నారని వివరించారు. మార్పు కావాలని కోరుకొని ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్న ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే విధంగా వెన్నులో భయం పెట్టుకొని ప్రజాపాలన అందిస్తామన్నారు. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పీపుల్స్ మార్చ్ పేరిట చేసిన పాదయాత్రలో వచ్చిన సమస్యల పరిష్కారం కొరకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు ప్రకటించడంతో మరికొన్ని సమస్యలు పరిష్కరించడానికి ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచామన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చుతామని చెప్పారు. ఎమ్మెల్సీగా మధిర నియోజకవర్గంలో ప్రగతి యాత్ర చేసిన సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన సమస్యలను 2009లో ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మేజర్‌గా పరిషన్కరించామని గుర్తు చేశారు. చిలుకూరు గ్రామంలో మోడరన్ లైబ్రరీ ఏర్పాటుకు హామీ ఇచ్చారు. డొంక రోడ్ల మరమ్మత్తులు ఇతర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని డిప్యూటీ సీఎం ప్రజలకు భరోసా ఇచ్చారు.



## ఖమ్మం జిల్లాకు ప్రభుత్వ జనరల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి

**-పెండింగ్‌లో ఉన్న మెస్ బిల్లులు విడుదల చేయాలి**

**-డిబ్యూటీ సీఎంకి పీడీఎస్‌యూ వినతి**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:
జిల్లాలో యూనివర్సిటీ ఏర్పాటు కోసం దశాబ్ద కాలంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి మొదలుకొని స్వరాష్ట్రం వరకు ఖమ్మం కేంద్రంగా జనరల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయలన్నా డిమాండ్, పెండింగ్‌లో ఉన్న మెస్ కాస్మోటికు చార్జీలు స్కాలర్షిప్ విడుదల చేయాలని కోరుతూ శనివారం పిడిఎస్‌యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆజాద్, ఖమ్మం జిల్లా కార్యదర్శి వెంకటేష్ పాల్గొని, మాట్లాడుతూ.. జిల్లాకు యూనివర్సిటీ కేటాయించాలని వివిధ రూపాలలో విద్యార్థి, ప్రజాసంఘాలు ఆందోళన చేస్తున్న గత ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. జిల్లా విద్యారంగ అభివృద్ధి కోసం ఖమ్మంలో జిల్లాలో యూనివర్సిటీ ఏర్పాటుకు కృషి చేయాలని వారిని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు ఖమ్మం జిల్లా నాయకులు కరుణ్, సందీప్, శ్రీకాంత్, పృధ్వి, ప్రసాద్, సందీప్, శ్రీను, భరత్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## తలసేమియ రహిత సమాజమే సంకల్ప ధ్యేయం

**-స్వచ్ఛంద సంస్థలకు అందరి సహకారం ఉండాలి**

**-అవగాహన సదస్సులో సంకల్ప సభ్యులు అనిత**



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:
పిల్లల జీవితకాలని చిన్న తనంలోనే అరించి వేస్తున్న తలసేమియా వ్యాధి రహిత సమాజాన్ని నిర్మించడమే సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ధ్యేయమని, ఈ వ్యాధిని నివారించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సంస్థ ఫౌండర్ మెంబర్ ప్రొద్దుటూరి అనిత పేర్కొన్నారు. శనివారం ఖమ్మంలోని పులిపాటి నర్సింగ్ కళాశాలలో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధిపై అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ నాగజ్యోతి అధ్యక్షతన జరిగిన సదస్సులో అనిత మాట్లాడుతూ.. తలసేమియా వ్యాధికి పూర్తి చికిత్స లేదని, రక్తం మందులు ఇచ్చి చిన్నారుల జీవితకాలని పెంచవచ్చు అన్నారు. ఇద్దరు తలసేమియా వాహకులు, మేనారిక వివాహలు చేసుకోవడం ద్వారా ఈ వ్యాధి వస్తుందన్నారు. వివాహం చేసుకునేముందు హెచ్‌బీఏ2(ఎలెక్ట్రోఫాసిస్) టెసన్ట చేయించుకోవాలని సూచించారు. తలసేమియా పిల్లలకు ప్రతి 20 రోజులకు ఒక్కసారి రక్తం ఎక్కించాల్సి ఉందన్నారు. ఈ వ్యాధి వచ్చిన పిల్లలు మానసికంగా ఎదుగుతున్నా శారీరకంగా ఎదుగుదల ఉండడం లేదన్నారు. ప్రతి నెలకు రెండుసార్లు రక్తం ఎక్కించుకుంటున్న చిన్నారులు అనేక ఇబంధులు పడుతున్నారన్నారు. ప్రజల్లో తలసేమియాపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. విద్యార్థులు తలసేమియా వ్యాధిపై గ్రామాల్లో, స్నేహితులతో చర్చించి అవగాహన కల్పించాలని కోరారు.

తలసేమియా చిన్నారులను ఆదుకునేందుకు విద్యార్థులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సకంల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఉపాధ్యక్షురాలు పి.పావని, కోశాధికారి పి.రవిచంద్ర, కళాశాల అధ్యాపకులు స్వప్న, డాక్టర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హై కోర్టు న్యాయమూర్తులను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్



బూర్గంపహాడ్, ప్రభాతవార్త :
శనివారం ఐటీసీ విశ్రాంతి భవనానికి విచ్చేసిన హై కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఈ.వీ.వేణుగోపాల్, కే.శరత్‌లను జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఆమె చర్చించారు.

## ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో మైనర్ బాలుడుతో పనులు చేయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

**ఎస్ఐ పి ప్రవీణ్‌కుమార్**

కామేపల్లి,జనవరి 27, ప్రభాతవార్త ః
కామేపల్లి మండలం ముచ్చర్ల క్రాస్ రోడ్డులో లక్ష్మీనర్సింహా ఫాస్ట్ పుడ్ సెంటర్‌లో మైనర్ బాలుడుతో పనులు చేయిస్తున్న ఆ షాప్ యజమాని పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పి ప్రవీణ్‌కుమార్ శనివారం రాత్రి తెలిపారు. అసిస్టెంట్ చైల్డ్ లేబర్ ఆఫీసర్ సిహెచ్ మంగమ్మ ఫిర్యాదు మేరకు షాపు నిర్వాహకుడు జె సతీష్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ప్రజావాణికి జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలి

కొత్తగూడెం, జనవరి 27 - ప్రభాతవార్త:
ఈ నెల 29వ తేదీ సోమవారం నఇర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమం ఉదయం 9.30 గంటల నుంచి మద్యాహ్నాం 12 గంటల వరకు నఇర్వహించనున్నట్లు కలెక్టర్ ప్రియాంక ఆల తెలిపారు. అన్ని శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలు, ప్రత్యేక ఉప కలెక్టర్లు, మున్సిపల్ కమీషనర్లు, తహసీల్దార్లు, ఎంపీవోలు, కలెక్టరేట్ పర్యవేక్షకులు పాల్గొనాలని సూచించారు.

# జిల్లాలో సర్కిల్‌ఇన్‌స్పెక్టర్లు బదిలీలు



- ఖమ్మం నగరంలో మొత్తం స్థాన చలనం

- ఐజిపి తరుణ్ జోషి ఉత్తర్వులు జారీ

క్రైమ్ ఖమ్మం, జనవరి 27:

ఖమ్మం జిల్లాలో సర్కిల్‌ఇన్‌స్పెక్టర్లు బదిలీలు శనివారం జరిగాయి జిల్లా వ్యాప్తంగా పదిమందిని బదిలీ చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (యంజడ్‌టు,టియస్ అండ్ యఫ్‌ఎసి, యంజడ్1) తరుణ్‌జోషి ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఖమ్మం నగరంలోని ఎసిపి పరిధిలో సర్కిల్‌లో విధులు నిర్వహిస్తున్న మొత్తం సిఐలకు స్థాన చలనం కలిగింది. ఖమ్మం వన్‌టౌన్ సిఐగా వద్దే ఉదయ్‌కుమార్ నియమితులయ్యారు. ప్రస్తుత సిఐ గా విధులు నిర్వహిస్తున్న టి. స్వామిని సిసిఆర్‌బి ఖమ్మంకు అటాచ్ చేశారు. టుటౌన్ సిఐగా బి. బాలకృష్ణను నియమిస్తు అక్కడ విధులు నిర్వహిస్తున్న కె. కుమారస్వామిని ఐజి ఆఫీస్‌కు అటాచ్ చేశారు. త్రీటౌన్ సిఐగా డి. రమేష్ నియమిస్తు అక్కడే విధి నిర్వహణలో ఉన్న బి.సత్యనారాయణను ఖమ్మం డిసిఆర్‌బి కి బదిలీ చేశారు. ఖానాపురం హవేలీ సిఐగా విధులు నిర్వహిస్తున్న టి. శ్రీహరి ని బదిలీ చేస్తూ ఐజి ఆఫీస్‌కు అటాచ్ చేశారు. ఈ స్థానంలో టి. భానుప్రకాశ్‌ను నియమిస్తు ఉత్తర్వులు వెలువడ్డాయి. సత్తుపల్లి టౌన్ విధులు నిర్వహిస్తున్న జె. మోహన్ బాబును, టి. కిరణ్‌ను బదిలీ చేస్తూ ఐజిపి కార్యాలయంలో రిపోర్టు చేయాలని జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇదిలావుండగా ఖమ్మం నగరంలో ఒకేదఫా నాలుగు సర్కిళ్లలో పనిచేస్తున్న సిఐలకు బదిలీ కావడం వెనువెంటనే వారివారి స్థానాల్లో కొత్తవారికి పోస్టింగ్ లభించడంతో వారందరూ విధుల్లో చేరాల్సి వుంది.

# అక్రమంగా రవాణా చేస్తున్న 19 కేజీల గంజాయి పట్టివేత

నేలకొండపల్లి, జనవరి 27 ప్రభాతవార్త:

ఒరిస్సా నుంచి హైదరాబాద్‌కు అక్రమంగా 19 కేజీల గంజాయిని రవాణా చేస్తున్న ఒక వ్యక్తిని శనివారం కూసుమంచి మండలంలోని పాలేరు గ్రామం వద్ద నేలకొండపల్లి ప్రొహిబిషన్, ఎక్సైజ్ సిఐ పోశెట్టి పట్టుకున్నారు. ఒరిస్సాకు చెందిన భైరవ్ అక్కడి నుంచి హైదరాబాద్‌కు గంజాయిని అక్రమంగా తీసుకు వెళ్ళేందుకు ఆర్‌టిసి బస్సులను ఎంచుకున్నట్లు ఆయన చెప్పారు. ఒక ఆర్‌టిసి బస్సు నుంచి వేరొక ఆర్‌టిసి బస్సులోకి



సదరు భైరవ్ మారుతూ వెళ్తున్న సమాచారం తెలుసుకున్న ఎక్సైజ్ పోలీసులు పాలేరు గ్రామం వద్ద కాపుకాసి భైరవ్‌తో సహ గంజాయిని పట్టుకుని, స్వాధీనం చేసుకున్నట్లు ఆయన చెప్పారు. స్థానిక సిహెచ్‌సిలో భైరవ్‌కు వైద్య పరీక్షలు చేయించి కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు సిఐ పోశెట్టి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఎస్సైలు రాధాకృష్ణ, శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్తమ వైద్యాధికారిగా ఎంపికైన గంగారం డా. అవినాష్

సత్తుపల్లి, జనవరి 27, ప్రభాతవార్త :

మండల పరిధిలోని గంగారం ప్రాథమిక వైద్యాధికారి డా. రామిశెట్టి అవినాష్‌ను జిల్లాలో ఉత్తమ వైద్యాధికారిగా ఎంపిక చేస్తూ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్ చేతులు మీదుగా ఉత్తమ వైద్యాధికారిగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. మండలంలోనే గంగారం పిహెచ్‌సి పరిధిలో 78 వేల అత్యధిక జనాభా కలిగిన ఈ పీహెచ్‌సిలో నిత్యం 100 మందికి పైగా ప్రజలు వివిధ రకాల వ్యాధులతో ఓపికి వచ్చి పరీక్షలు చేయించుకుంటుంటారు. గర్భిణులు, మరియు హాస్పిటల్‌లో ఉచిత డెలవరీలు సత్తుపల్లి జోనల్ పరిధిలోనే అత్యధికంగా ఐరన్ ఇంజక్షన్‌లు



వేయించడంతో పాటు కుక్కు కాటుకు ఇంజక్షన్‌లు కూడా ఈ పిహెచ్‌సి పరిధిలో అధికంగా పేషెంట్లకు వ్యాక్సిన్ ఇవ్వడం, హాస్పిటల్ పరిధిలో ప్రజలకు చేయాల్సిన ఆరోగ్య సేవలు సక్రమంగా నిర్వహించడంలో జిల్లా స్థాయిలోనే ఉత్తమ పిహెచ్‌సిగా గంగారంను ఎంపిక చేయడంతో పాటు డా. అవినాష్‌ను ఉత్తమ వైద్యాధికారిగా ఎంపిక చేస్తూ భారత గణతంత్ర దినం సందర్భంగా ఖమ్మం పేరెడ్ గ్రౌండ్‌లో కలెక్టర్ విపి.గౌతమ్ చేతుల మీదుగా డా. అవినాష్ అవార్డు అందుకున్నారు. ఆయనతో పాటు కమిషనర్‌ఆఫ్ పోలీస్ సునీలన దత్ ఉన్నారు. అర్బన్ హెల్త్ సెంటర్ మంజూరైందని సత్తుపల్లిలో ఇంత వరకు ఈ హెల్త్ సెంటర్‌ను ఏర్పాటు చేయకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అలాగే గంగారం పిహెచ్‌సికి ఒకే వైద్యుడు ఉండటం వల్ల అత్యధికంగా ప్రజలు ఓపికి రావడంతో రెండవ వైద్యుడి పోస్టును మంజూరు చేసి నియమించాలని ప్రజలు కోరుతున్నారు.

# వ్యాస రచన పోటీల్లో సింగరేణి ఉద్యోగి రాము ఎంపిక




సత్తుపల్లి, జనవరి 27, ప్రభాతవార్త :

సత్తుపల్లి జలగం వెంగళరావు ఓపెన్‌కాస్టుగనిలో సర్వే మజ్దూర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎనమల రాము ఎన్‌సిడబ్ల్యుఎ ఎంప్లో కోసం నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో కొత్తగూడెం ఏరియా స్థాయిలో ద్వితీయ బహుమతికింద ఎనమల రాము ఎంపికైయ్యారు. రిపబ్లిక్ డే సందర్భంగా సింగరేణి పరిధిరలోని అవినీతికి నో చెప్పండి.. .. దేశానికి కట్టుబడి ఉండండి .. అనే అంశంపై నిర్వహించిన వ్యాస రచన పోటీలో రాము కొత్తగూడెం ఏరియా పరిధిలో రెండవ స్థానాన్ని దక్కించుకోవడంతో శుక్రవారం జరిగిన వేడుకల్లో కొత్తగూడెం గ్రౌండ్‌లో నిర్వహించినటువంటి బమమతుల ప్రధానోత్సవంలో జీఎం షాలెం రాజు ఆయన సతీమణి చేతుల మీదుగా రాము దంపతులు బహుమతిని అందుకున్నారు.

## వంకాయలపాటి రాజా సేవలు అమూల్యమైనవి

*వివిసి ట్రస్ట్ ద్వారా వాటర్ ప్లాంట్, భోజన శాల ఏర్పాటు అమోఘం*

*వాటర్ ప్లాంట్, భోజనశాల ప్రారంభోత్సవంలో డిప్యూటీ సిఎం భట్టి*

చింతకాని, జనవరి 27, ప్రభాతవార్త

వివిసి ట్రస్ట్ చైర్మన్ వంకాయలపాటి రాజేంద్ర ప్రసాద్ సేవలు అమూల్యమైనవి డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన భోజనశాలను, గ్రామ ప్రజలకు మంచినీరు అందించేందుకు నాలుగు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన వాటర్ ప్లాంట్‌ను డిప్యూటీ సిఎం మల్లుభట్టి విక్రమార్క శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ జన్మభూమి రుణం తీర్చుకోవడం అదృష్టమని, అది వంకాయలపాటి రాజాకి దక్కుతుందని ఆయన కొనియాడారు. అంతేకాకుండా ఉచితంగా శుభకార్యాలకు వివిసి ఫంక్షన్ హాల్ గ్రామానికి ఉచితంగా ఇవ్వడం అదేవిధంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. వంకాయలపాటి రాజాని స్పూర్తిగా తీసుకుని గ్రామంలో ప్రతి ఒక్కరూ కూడా జన్మభూమి రుణం తీర్చుకోవాలని ఆయన ఆకాంక్షించారు. భవిష్యత్‌లో క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్‌లను ఏర్పాటు చేస్తామని, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఇక ముందు ఎప్పుడు గ్రామంలో అవసరం వచ్చినా రాజేంద్రప్రసాద్ ఉన్నాడని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వివిసి ట్రస్ట్ చైర్మన్ వంకాయలపాటి రాజేంద్రప్రసాద్, కాంగ్రెస్ మండలాధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, సర్పంచ్ ఆలస్యం నాగమణి, గ్రామస్తులు ఆలస్యం బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## సీనియర్ ఫోటోగ్రాఫర్ జనార్దన్‌రావు మృతి





నేలకొండపల్లి, జనవరి 27 ప్రభాతవార్త:

నేలకొండపల్లి గ్రామంకు చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్, జ్యోతి స్టూడియో జనార్దన్‌రావు శుక్రవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. మృతుడు జనార్దన్‌రావుకు భార్య, కుమార్తె ఉన్నారు. మృతుడు జనార్దన్‌రావు భౌతికకాయంను శనివారం నేలకొండపల్లి మండల ఫోటో,వీడియోగ్రాఫర్‌ల సంఘం ప్రతినిధులు సందర్శించి పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడు జనార్దన్‌రావు కుటుంబ సభ్యులకు వారు తమ ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఫోటో,వీడియోగ్రాఫర్‌ల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి లెడ్ వెంకట్, జిల్లా ఉపాధ్యక్షుడు జెర్రిపోతుల సత్యనారాయణ, నేలకొండపల్లి మండల కమిటీ అధ్యక్షుడు గొలుసు ఆంజనేయులు, కార్యదర్శి కొమ్మూరి నరేష్, నాయకులు శ్రీను, వల్లాల ఉపేందర్, కొత్తకొండ వెంకటేశ్వర్లు, నోముల నరేష్, సుబ్బారావు, రమేష్, ఆదాం, చారి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేడి నీళ్ళు మీద పడి వృద్ధురాలు మృతి

కామేపల్లి, జనవరి 27, ప్రభాతవార్త :

వేడి నీళ్ళు మీద పడి వృద్ధురాలు మృతి చెందిన సంఘటన కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో చోటు చేసుకుంది. అందుకు సంబంధించిన వివరాలు పోలీసులు కథనం మేరకు ఇలా ఉన్నాయి... ఆర్ మహాలక్ష్మీ(60) ఈ నెల 20న స్నానం చేసేందుకు వేడి నాటిని బకెట్‌లో పోస్తుండగా ఒంటిపై పడటంతో శరీరం కాలిపోయింది. కుటుంబ సభ్యులు వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా మృతి చెందింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు శనివారం తెలిపారు.

## రాములమ్మ పార్థివదేహానికి సర్పంచ్ నివాళులు



తల్లాడ, జనవరి 27, ప్రభాతవార్త

మండల పరిధిలోని తెలగవరం గ్రామానికి చెందిన గొల్లమందల రాములమ్మ శనివారం అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న అంజనాపురం సర్పంచ్ కొమ్మినేని ప్రభాకర్‌రావు రాములమ్మ పార్థివదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో నాయకులు తూము శ్రీనివాసరావు, వారాల అజయ్, వీరయ్య, గొల్లమందల నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.






## ఉత్తమ ప్రిన్సిపల్‌కు ఘనసన్మానం

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :



భద్రాచలంలోని కాలేజ్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం.దేవదాస్‌ని ఉత్తమ ప్రిన్సిపాల్‌గా అవార్డు గ్రహించిన సందర్భంగా మదర్‌థెరిస్సా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బీ.నాగేశ్వరరావు, అధ్యాపకబృందం, సీవోఈ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## కొర్సారాముడు భౌతికకాయానికి నివాళులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని పెద్దఆర్లగూడెం గ్రామానికి చెందిన సీపీఐ నాయకుడు కొర్సా రాముడు (40) అనారోగ్యంతో శనివారం మృతిచెందాడు. ఆయన మృతదేహాన్ని సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు రావులపల్లి రవికుమార్ సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాముడు కుటుంబానికి ప్రగాఢ సానుభూతికి, సంతాపాన్ని తెలిపారు. అందరితో సన్నిహితంగా ఉంటూ ఆర్లగూడెం గ్రామ అభివృద్ధికి కృషి చేస్తూ సీపీఐ పార్టీ అభివృద్ధికి పనిచేసిన నాయకుడు కొర్సా రాముడు అని, ఆయన లేని లోటు పార్టీకి తీరని లోటని రవికుమార్ ఈ సందర్భంగా తెలిపారు. అలాగే కొర్సా రాముడు అకాల మృతిపట్ల వివిధ పార్టీల రాజకీయ నాయకులు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలు రాముడు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం సొసైటీ అధ్యక్షుడు కిలిమి ఎల్లారెడ్డి, తాటిపూడి రమేష్, అమరవాది శంకర్, రత్నకుమారి, పీ.లక్ష్మి, మాజీ సర్పంచ్ కొర్సా రమేష్, కొర్సా కోటేష్, కొర్సా నర్సింహారావు, పలువురు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పచ్చనిపైరును తలపిస్తున్న మిషన్ భగీరథ చెరువు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ము గూడెం మండలంలోని మండల రెవెన్యూ కార్యాలయం, పోలీసు స్టేషన్ ముందు ఉన్న గంగోలు చెరువు పచ్చని పైరు లాగా తలపిస్తుంది. చెరువులో నీటి ద్వారా సాగునీరు పంటలకు అందించే చెరువు పచ్చటి రంగును పూసినట్లుగా తూటి కాడలు, మొక్కలతో పచ్చదనాన్ని కమ్ముకొని ఉంది. చెరువులో పూర్తి స్థాయిలో నీళ్ల నిల్వ ఉండగా ఒక్క చుక్క నీరు కూడా బయటకు కనపడకుండా చెరువు పచ్చదనంతో ఉండడం చూపరులను చెరువు ఆకర్షించింది. మండల కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న చెరువును వివిధ కార్యాలయాలకు వచ్చే ప్రజలు ఆసక్తిగా తిలకించడం గమనార్హం.

## పీవో చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్న సీసీ గణేశ్వరరావు

భద్రాచలం, ప్రభాతవార్త :



భద్రాచలం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ కార్యాలయంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో ఆదివాసీలకు ఉత్తమ సేవలు అందించిన అధికారులకు ప్రాజెక్టు ప్రతీక్‌జైన్ ప్రశంసాపత్రంలను అందజేశారు. ఈ నేపథ్యంలో పీవో సీసీ గణేశ్వరరావుకు ఈ ప్రశంసాపత్రం వరించింది. దీంతో పలు శాఖల అధికారులు, గిరిజన సంఘ నాయకులు గణేశ్వరరావుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రైవేటు ఎల్ట్రకీషియన్స్ ఆధ్వర్యంలో ఘనంగా ఎలక్ట్రీషియన్స్ డే

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల తెలంగాణ ప్రైవేటు టెక్నిషియన్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శనివారం ఎలక్ట్రీషియన్స్ డేను ఘనంగా నిర్వహించారు. థామస్ ఆల్వా ఎడిషన్ అనే శాస్త్రవేత్త బల్బును కనుగొన్న రోజును ఎలక్ట్రీషియన్ డేగా ప్రకటించారు. ఈ సందర్భంగా దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామం వద్ద టీపీఈటీఎఫ్ సభ్యులు జెండాను ఎగురవేశారు. థామస్ ఆల్వాఎడిషన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షుడు రాయపూడి సూరిబాబు మాట్లాడుతూ .. జనవరి 27 ప్రపంచానికి వెలుగును కనుగొన్న రోజు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ ఉపాధ్యక్షుడు బిలపాటి రాజు, కార్యదర్శి వందవాసు రాము, సహాయ కార్యదర్శి పూనెం ప్రభాకర్, జిల్లా కోశాధికారి ముక్కెర రాంబాబు, నిట్టా అబ్బులు, ముక్కెర పృథ్వీ, సురేష్, పూనెం రంజీత్, అనిల్, రాజేష్, కమల్, గోపి, దుర్గ, సందీప్, తదితర ప్రైవేటు ఎలక్ట్రీషియన్ పాల్గొన్నారు.

## అడిషనల్ జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు ప్రారంభం

### -ప్రారంభించిన హై కోర్టు న్యాయమూర్తులు

భద్రాచలం ప్రభాతవార్త:

భద్రాచలం కోర్టు ప్రాంగణంలో శనివారం అడిషనల్ జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టును హై కోర్టు న్యాయమూర్తులు వేణుగోపాల్, భీమపాక నగేష్, కాజా శరత్ ప్రారంభించారు. ముందుగా కోర్టు ప్రాంగణంకు చేరుకున్న న్యాయమూర్తులకు వేద మంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ ఘనంగా స్వాగతం పలికారు. నేటి నుండి న్యాయ సేవలు అందించడానికి అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా న్యాయమూర్తి వసంత్, జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్న వెంకటేశ్వర్లు

భద్రాచలం, ప్రభాతవార్త :



శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జిల్లా కేంద్రంలో జరిగిన వేడుకలలో భాగంగా ఉత్తమ ప్రతిభ కనపరిచిన అధికారులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి సీసీగా పనిచేస్తున్న వెంకటేశ్వర్లుకు ప్రశంసాపత్రం వరించింది. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లును దేవస్థాన అధికారులు, భద్రాచలం పట్టణ ప్రముఖులు అభినందించారు.

## ఫిబ్రవరి 16న ఆల్ ఇండియా సమ్మెను జయప్రదం చేయండి

### -ఏఐటీయుసీ రాష్ట ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజ్

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:




కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం 10 ఏళ్ల పాలనలో దేశంలో కార్మిక, రైతు, సమాన్య ప్రజలని విస్మరించి బడా పారిశ్రామిక వేత్తల ప్రయోజనం కోసం ఎర్ర తివాచీ వేసి పాలన కొనసాగిస్తుందని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజ్ ఆరోపించారు. భద్రాచలం రెడ్డి భవన్‌లో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సమావేశం ఎండి.యూసుఫ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఎస్.బాలరాజ్ మాట్లాడుతూ.. భారత్ వెలిగిపోతుందని ఆచ్ఛాదిన్ ఆయేగా, విశ్వాగురు, ఆత్మనిర్భయ భారత్, మేకింగ్ ఇండియా, వంటి మోసపూరిత నినాదాలు ఇచ్చిన ఏమి ఒరగలేదు అని ఆరోపించారు. మోడీ పాలనలో జరిగిన రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు వలన జరుగుతున్న నష్టంపై ఫిబ్రవరి 16న దేశ వ్యాప్తంగా సమ్మెలో అన్ని వర్గాల కార్మికులు రైతులు సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని, దానికి అందరూ కృషి చేయ్యాలని కోరారు. కార్మికుల హక్కుల కోసం పోరాడుతున్న ఏఐటీయూసీని తెలంగాణ రాష్ట్రంలో ఆదరించి సింగరేణి ఎన్నికల్లో గెలిపించిన కార్మికులకు ఏఐటీయూసీ రాష్ట్ర సమితి తరపున ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం స్కీమ్ వర్కర్‌లకు కనీసవేతనం 26 వేలు ఇవ్వాలని, ప్రభుత్వం పీఎఫ్ ఇన్సూరెన్స్, గ్రాట్యూటి, పెన్షన్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహా, ఉజ్జిని రత్నాకర్ రావు, ప్రేమ పావని, సింగ్ నర్సింహారావు, నరాటి ప్రసాద్, విలాస్, ఏసురత్నం, పల్లా దేవందర్ రెడ్డి, సమయ్య, విలాస్, యాదయ్య, కరుణ కుమారి, ఓమయ్య, ఇమ్రాన్, మేకల శ్రీనివాస్, సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హై కోర్టు న్యాయమూర్తిని కలిసిన అజీం

భద్రాచలం ప్రభాతవార్త:



శనివారం భద్రాచలంలో అడిషన్ జేఎఫ్‌సీఎం కోర్టు ప్రారంభానికి వచ్చిన తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.శరత్‌ను మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు ఎస్కే.అజీమ్ మర్యాదపూర్వకంగా కలిశారు.

# ప్రజల జీవనోపాధిపై అనాగరిక దాడులు చేస్తున్న మోడీ ప్రభుత్వం


## 16న దేశవ్యాప్తంగా పారిశ్రామిక సమ్మె, గ్రామీణ బంద్ జయప్రదం చేయండి

*బోనకల్, జనవరి 27, ప్రభాతవార్త*

దేశం కోసం శ్రమిస్తున్న కార్మిక, రైతుల జీవితాలు మరియు జీవనోపాధిపై నిరంతరాయంగా అనాగరిక దాడులను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చేస్తోందని ఎఐటియుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు ఆరోపించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న దేశ వ్యాప్తంగా నిర్వహించే పారిశ్రామిక సమ్మె, గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలని సిఐటియు కార్యాలయంలో అఖిల పక్ష కార్మిక సంఘాల సమావేశం సిఐటియు మండల కార్యదర్శి బోయినపల్లి వీరబాబు అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సందర్భంగా తోట రామాంజనేయులు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పరిపాలనా అధికారాలను పూర్తిగా దుర్వినియోగం చేస్తూ, రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ



ప్రజల హక్కులను కాల రాస్తోందని, ప్రశ్నించే గొంతుకలను అణిచి వేస్తుందని మండి పడ్డారు. కార్మికుల సంక్షేమ కోసం పోరాడి తెచ్చుకున్న 44కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం నిరంకుశంగా రద్దు చేసి కార్మిక చట్టాలను 4 కోడ్‌లుగా విభజించి కార్మికులను కార్పొరేట్ సంస్థలకు బానిసలుగా మార్చి వేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నల్లకోడ్‌లతో దేశంలోని కార్మికులంతా హక్కులు, సామజిక భద్రతను కోల్పోయి రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని మోడి రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా మోసంచేశాడని దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం కళ్లు తెరిపించేందుకు కార్మికులు, రైతులు కలిసి ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా పారిశ్రామిక సమ్మె, గ్రామీణ బంద్ నిర్వహిస్తున్నామని, సామాన్య ప్రజలు, విద్యార్థి, నిరుద్యోగులు, మహిళలు, కార్మికులు, రైతులు పెద్దఎత్తున పాల్గొని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పారిశ్రామిక, గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. ప్రజా ఆస్తులను దోచుకోవడంతో పాటు దేశ ప్రజలను దగా చేయడమే లక్ష్యంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాల నుండి పని చేస్తుందని మండి పడ్డారు. కార్పొరేట్ అనుకూల నల్ల కార్మిక చట్టాలు తెచ్చి కార్మికుల హక్కులను, భద్రతను కేంద్రంలోని కాషాయ ప్రభుత్వం కాలరాస్తోందని అన్నారు. అన్నదాతల సమస్యలను పరిష్కరించకుండా మోడీ ప్రభుత్వం వారికి ద్రోహం చేసిందన్నారు. అన్ని ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు రక్షణ వంటి వ్యూహ్యాతానమక రంగాన్ని ప్రయివేటీకరించడం తీవ్రమైన ఆందోళనలను కలిగిస్తుందన్నారు. ఫిబ్రవరి 16న దేశ వ్యాప్తంగా పారిశ్రామిక, గ్రామీణ బంద్‌కు కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు ఎఐటియుసి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని ఆయన తెలిపారు. అన్ని కార్మిక, రైతు సంఘాలు పూర్తిస్థాయిలో సమ్మెలో పాల్గొని సమ్మెను విజయంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా నాయకులు యంగల ఆనందరావు, సిఐటియు నాయులు షేక్ బుజ్జి, ఉప్పరి శ్రీను, డి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## నిత్యావసరాలు పంపిణీ



*బోనకల్, జనవరి 27, ప్రభాతవార్త*

మండలంలోని ఆళ్లపాడులో 170 మంది పేద పిల్లలకు గ్రేస్ సర్వీస్ సొసైటీ ద్వారా సిజిఎం చర్చి ఆధ్వర్యంలో నిత్యావసరాలు శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మోదుగు సుధీర్‌బాబు, సర్పంచ్ తిరుమలరావు, బోనకల్ పాస్టర్ ఎర్నెస్ట్ పాల్, ఆళ్లపాడు పాస్టర్ నరేష్, గ్రామస్తులు పాల్గొన్నారు. జడ్పీటిసి సుధీర్‌బాబు, ఆళ్లపాడు సర్పంచ్ తిరుపతిరావులు సంస్థ సేవలను కొనియాడారు.

# ఇందిరమ్మ డెయిరీ ఏర్పాటు చేస్తా

### మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చి దిద్దుతాం
### చిన్నమండవ గ్రామానికి ఆర్టీసీ బస్సు వేయిస్తాను
### మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

*చింతకాని, జనవరి 27, ప్రభాతవార్త*

స్వయం సహాయ సంఘంలో ఉన్న మహిళ సభ్యులను పారిశ్రామికవేత్తలుగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా నియోజకవర్గంలో ఇందిరమ్మ డెయిరిని ఏర్పాటు చేయడానికి కసరత్తు మొదలైందని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. శనివారం మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో 22 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన రైతు వేదిక భవనాన్ని డిప్యూటీ సిఎం ప్రారంభించారు. అదేవిధంగా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో వివిసి ట్రస్ట్ ద్వారా 14





లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన డైనింగ్ హాల్, వాటర్ ప్లాంట్, అదేవిధంగా చిన్నమండవ గ్రామంలో 20 లక్షల రూపాయలతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం, కొదుమూరులో గ్రామ పంచాయతీ భవనం, 33/11 కెవి సబ్ స్టేషన్‌ను డిప్యూటీ సిఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. అమూల్ తరహాలో మధిర నియోజకవర్గంలో ఇందిర డెయిరిని ఏర్పాటు చేయడానికి డిప్యూటీ స్పీకర్‌గా ఉన్నపుడు బోనకల్ స్థలంలో కూడా మంజూరు చేసినట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్ర పునర్విభజన తర్వాత అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును విస్మరించిందని, ఇపుడు ప్రజా ప్రభుత్వంలో తిరిగి డెయిరీ ఏర్పాటుకు కసరత్తు మొదలు పెట్టినట్టు చెప్పారు. రాబోయే ఐదు సంవత్సరాల్లో ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు వివరించారు. చిన్నమండవ గ్రామానికి ఆర్టీసి బస్సు వేయించి మహిళలకు ఉచిత ప్రయాణం చేసేలా చూస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో నెలకొన్న మంచినీటి సమస్యల సైతం పరిష్కరిస్తానని చెప్పారు.



మండలంలోని ఆయా గ్రామాలను అనుసంధానం చేస్తూ ఉన్న లింక్‌రోడ్లను ఈ ప్రవీణ్ వీడియో మార్చడానికి ప్రణాళిక బద్దంగా ముందుకు వెళ్లనున్నట్లు చెప్పారు. ఈసందర్భంగా కొంతమంది మహిళలు తమకు దళితబంధు తమకు రాలేదని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కకు మొర పెట్టుకున్నారు. వీలైనంత త్వరగా ఇప్పించాలని చేసిన విజ్ఞప్తికి అధికారులతో సమీక్షిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అనంతుల రమేష్, ఎంపిడిఓ తేలూరు శ్రీనివాసరావు, పిఎస్‌సి వైద్యులు షేక్ అల్తాఫ్, యుఆర్‌డి మల్లెల రవీంద్ర ప్రసాద్, కాంగ్రెస్‌పార్టీ మండలాధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, ఎంఎంసి మాజీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్ గౌడ్, మండల అధికార ప్రతినిధి కిశోర్, కిసాన్ సెల్ మండలాధ్యక్షులు కొప్పుల గోవిందరావు, యువజన విభాగం అధ్యక్షులు నాగార్జున, నాగులవంచ సొసైటీ డైరెక్టర్ లక్ష్మణ్‌గౌడ్, ఆయా గ్రామాలు కార్యకర్తలు, అధికారులు, పాల్గొన్నారు.

## సొసైటీ సీఈఓను తొలగించండి



*బోనకల్, జనవరి 27, ప్రభాతవార్త*

బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్న బ్రాహ్మణపల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం సిఇఓ నాగరాజును తొలగించాలని పరపతి సంఘం డైరెక్టర్లు జిల్లా సహకార అధికారి విజయకుమారికి శనివారం వినతి పత్రం అందజేశారు. మొత్తం 11 మంది డైరెక్టర్లు ఉండగా ఆరుగురు డైరెక్టర్లు వినతి పత్రం సమర్పించారు. సొసైటీ మహాజన సభలు నిర్వహించకుండా ఇష్టం వచ్చిన రీతిలో వనయవహిరస్తూ సొసైటీ డబ్బులు దుర్వినియోగం చేస్తున్నాడని పేర్కొన్నారు. తొమ్మిది కోట్ల వరకు లావాదేవీలు కలిగిన సొసైటీలో సంఘం సభ్యులకు సొసైటీ డైరెక్టర్లకు తెలియకుండా ఇష్టం వచ్చిన రీతిలో బిల్లులు పెడుతూ కొంతమంది సభ్యులకు అసలు సమాచారమే ఇవ్వకుండా సహకార సంఘాన్ని నష్టపరుస్తూ వారు వినతి పత్రంలో పేర్కొన్నారు. 17 డిసెంబర 2022న వచ్చిన జీఓ నెంబర్ 44 ప్రకారం అతనిని అనర్హుడిగా ప్రకటించి తొలగించాలని సొసైటీ వైస్ చైర్మన్ జి.రాఘవరావు, డైరెక్టర్లు పార్వతి, అచ్చయ్య, తోట వెంకటేశ్వర్లు, ఏనుగు సుధాకర్‌రావు, కృష్ణవేణి వినతి పత్రంలో పేర్కొన్నారు.

## చిన్నబీరవల్లి పాఠశాలలో సైన్స్ ఫెయిర్, నోబ్యాగ్ డే

*బోనకల్, జనవరి 27, ప్రభాతవార్త*



మండలంలోని చిన్నబీరవల్లి ప్రాథమిక పాఠశాలలో నో బ్యాగ్ డే సందర్భంగా విద్యార్థులు అనక రకాల సృజన్మాకత పరికరాలను ఎక్స్‌పరిమెంట్స్ తయారు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పేరబత్తిని శాంతయ్య, ఉపసర్పంచ్ చంద్ర వెంకటేశ్వరరావు, గ్రామ పెద్ద చంద్ర వెంకటరావు, మండల నోడల్ ఆఫీసర్ దామాల పుల్లయ్య, స్కూల్ హెడ్మాస్టర్ వి.నాగమణి, టీచర్ సునీత, అంగన్‌వాడీ టీచర్ మరసకట్ల మరియమ్మ నారాయణపురం స్కూల్ ఉపాధ్యాయులు శ్రీ నివాస్, రమేష్, జానకిపురం స్కూల్ కాంప్లెక్స్ సెక్రటరీ అంజయ్య, అంగన్‌వాడీ ఆయా ఎం. పద్మ, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ సంబురాల్లో ఎంపికైన విద్యార్థులు

లక్ష్మీదేవిపల్లి, జనవరి 27 - ప్రభాతవార్త:



మండలంలోని స్థానిక లక్ష్మీదేవిపల్లిలో ఉన్న జెడ్పీహెచ్ఎస్ పాఠశాల వేదికగా జరిగిన జేవీవీ చెకుముకి సైన్స్ సంబురాల్లో త్రివేణి స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనపర్చి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. కే.నేహా సంజన, బి.నేహా శ్రీ బ్రదన్, సీహెచ్ మోక్షితలు ప్రథమ స్థానాన్ని సాధించి జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. వీరిని డైరెక్టర్లు గొల్లపూడి జగదీష్, వీరేంద్ర చౌదరి, సీఆర్‌వో మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ సింగ్, వైవీ సురేష్, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, శ్రీకాంత్, ఫాతిమాలు పాల్గొని అభినందించారు.

## బంద్రుగొండలో హెల్త్ క్యాంపు

పాల్వంచ అర్బన్, జనవరి 27 - ప్రభాతవార్త:



పాల్వంచ మండల పరిధిలోని బంద్రుగొండ గ్రామంలో గత 10 రోజుల నుంచి జ్వరం, కీళ్ల నొప్పులతో బాధపడుతున్నారు. సర్పంచ్ పీహెచ్‌సీ పరిధిలోని అధికారులతో మాట్లాడి శనివారం హెల్త్ క్యాంపును ఏర్పాటు చేయించారు. ఈ క్యాంపులో డాక్టర్లు రాజు, కృష్ణప్రసాద్, సిబ్బంది, ఏఎన్ఎంలు విజయ లక్ష్మీ, జ్యోతి, ఎల్‌టీ రామిరెడ్డి, హెల్త్ అసిస్టెంట్, ఎంఎల్ హెచ్‌పీ, ఆశా వర్కర్లు హాజరయ్యారు. రోగుల నుంచి రక్త నమూనాలు సేకరించి మందులు ఇచ్చారు. మలేరియా, డెంగ్యూ పరీక్షలు చేశారు. పంచాయతీ కార్యదర్శి నారాయణ, సర్పంచ్, పాలకవర్గం పాల్గొన్నారు.

## మండల స్థాయి చెకుముకి సంబురాలు

పాల్వంచ అర్బన్, జనవరి 27 - ప్రభాతవార్త:

పాల్వంచ మండలం ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల పాల్వంచలో శనివారం నాడు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి ప్రతిభ పరీక్ష నిర్వహించారు. ఐటీడీఏ ఏపీఎంవో తెల్లం రమణయ్య హాజరై పరీక్ష పేపర్లను విడుదల చేశారు. హెచ్ఎం బుచ్చిరాములు, ఆశ్రమ పాఠశాల హెచ్ఎం బాలు, జేవీవీ అధ్యక్షుడు వీరస్వామి, గంగ, గుగులోత్ హరి, భావ్‌సింగ్, విద్యార్థులు పాల్గొన్నారు.



# మౌలిక సదుపాయాల కల్పనపై సర్వే చేపట్టిన అధికారులు

చండ్రుగొండ, జనవరి 27 - ప్రభాతవార్త:



చండ్రుగొండ మండలం మద్దుకూరు సమీపంలోని అటవీ ప్రాంతంలోని మంగలిబోడులోని వలస గిరిజనులు తమకు మౌలిక సదుపాయాలు కల్పించాలని సీఎం రేవంత్‌రెడ్డికి ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సీఎం కార్యాలయ అధికారుల ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల పూర్తిస్థాయిలో సర్వే చేపట్టి నివేదిక సమర్పించాలని చండ్రుగొండ తహసీల్దార్‌ను ఆదేశించారు. మంగలిబోడు ప్రాంతాన్ని చండ్రుగొండ మండల సర్వేయర్ ధర్మరాజు, ఏఎస్‌వో పూర్ణిమ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అక్బర్, అటవీశాఖ బీట్ అధికారి భాస్కర్‌లు శనివారం సర్వే చేపట్టారు. మంగలిబోడులో మంచినీటి సౌకర్యం కల్పించాలని, విద్యుత్ సౌకర్యం కలిపించాలని, చిన్నారుల కోసం అంగన్‌వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని, పాఠశాల ఏర్పాటు చేయాలని వలస గిరిజనులు సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. మండలస్థాయి అధికారులు గ్రామాన్ని సందర్శించి ఇంటింటికి తిరిగి సర్వే చేపట్టారు. గ్రామంలో 23 కుటుంబాలు, 126 మంది ప్రజలు ఉన్నారని,వారిలో సుమారు 60 మంది చిన్నారులు ఉన్నట్లు సర్వేలో వెల్లడైందని, చండ్రుగొండ తహసీల్దార్ సాదియా సుల్తానా చెప్పారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సర్వే చేపట్టామని పూర్తిస్థాయి నివేదికను కలెక్టర్‌కు అందజేస్తామన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో ఎదగాలి

చండ్రుగొండ, జనవరి 27 - ప్రభాతవార్త:



విద్యార్థులు చిన్ననాటి నుంచే క్రమశిక్షణతో ఎదగాలని సింగరేణి జీఎం శాలెంరాజు అన్నారు. మండల కేంద్రంలోని చండ్రుగొండలో సెయింట్ జోసెఫ్ పాఠశాలలో శుక్రవారం జరిగిన స్పోర్ట్స్ డే సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పిల్లలు గౌరవ మర్యాదలతో ఉండాలని క్రమశిక్షణతో ఉన్న విద్యార్థులకు సమాజంలో గౌరవం ఉంటుందని అన్నారు. ఉపాధ్యాయులు సైతం విద్యార్థిలో ఉన్న లక్ష్యాలను గుర్తించాలన్నారు. క్రీడా నైపుణ్యం ఉన్న పిల్లలను చిన్ననాటి నుంచి ఆ వైపు ప్రోత్సహించాలని సూచించారు. అనంతరం బహుమతులు పంపిణీ చేశారు. ఎంఈవో సత్యనారాయణ, ప్రిన్సిపాల్ ఆశ, ఆర్‌సీఎం చర్చి ఫాదర్ రమేష్ పాల్గొన్నారు.

## పోటీ ప్రపంచంలో వార్త పత్రికకు ప్రత్యేక స్థానం

**- క్యాలెండర్‌ను ఆవిష్కరించిన పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాసరావు**

కొత్తగూడెం, జనవరి 27 - ప్రభాతవార్త:



ప్రస్తుత పోటీ ప్రపంచంలో వార్త దినపత్రికకు ప్రత్యేక స్థానం ఉందని పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాసరావు అన్నారు. శనివారం తన కార్యాలయంలో వార్తా పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. వార్తల సేకరణలో అహర్నిశలు శ్రమిస్తున్న విలేఖరులను ఆయన అభినందించారు. ప్రజల కష్టాలను సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను వెలికితీసి ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా పత్రికలు పనిచేస్తున్నాయని అన్నారు. వార్తా పత్రికలో వస్తున్న కథనాలు బాగున్నాయని, తాను కూడా వార్తా పత్రిక చదువుతానని అన్నారు. ఈ సందర్భంగా వార్తాపత్రికకు యాజమాన్యానికి విలేఖరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్తా జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా నూతన కమిటీ ఏర్పాటు

కొత్తగూడెం, జనవరి 27 - ప్రభాతవార్త:

బీజేపీ పార్టీ జిల్లా నూతన కమిటీని శనివారం ఎన్నిక చేశారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా యర్రం రాజు బెహరా, జడే వరప్రసాద్, బిజ్జం శ్రీనివాసరెడ్డి, పసుమర్తి సతీష్, రామచంద్ర నాయక్, ప్రధాన కార్యదర్శులుగా చింతలచెర్వు శ్రీనివాసరావు, మడివి రవి, తాటిపాముల ఐలయ్య, జిల్లా కార్యదర్శులుగా కణితి లక్ష్మీ, బానోత్ విజయలక్ష్మీ, భైరి నిర్మల, ముత్యాల వెంకటేశ్వర్లు, కార్యాలయ కార్యదర్శిగా కొండి ప్రభాకర్, కోశాధికారిగా ఎస్‌వీటీ కొండ, యువమోర్చ నాయకుడిగా వంశీ కుమార్, మహిళా మోర్చ నాయకురాలిగా చిర్ర సరస్వతి, ఓబీసీ మోర్చా నుంచి జిట్టగుంట క్రాంతికుమార్, ఎస్సీ మోర్చా నుంచి దోమల రమేష్, ఎస్టీ మోర్చా నుంచి బోడ సురేంద్ర నాయక్, మైనార్టీ మోర్చా నుంచి మహ్మద్ సలీం, జిల్లా అధికార ప్రతినిధులుగా పొనిశెట్టి వెంకటేశ్వర్లు, దోమల మహేశ్వర్, శ్రీరాం చంద్రయ్యలు ఎన్నికయ్యారు.

## సివిల్ సప్లై సీనియర్ అసిస్టెంట్‌కు ప్రశంసా పత్రం

కొత్తగూడెం, జనవరి 27 - ప్రభాతవార్త:



జిల్లా సివిల్ సప్లై కార్యాలయంలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ అరుణకు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందించారు. ఆమె అందించిన ఉత్తమ సేవలకు గుర్తింపుగా ఆమెకు ఈ ప్రశంసా పత్రాన్ని అందించారు.

## కొత్తగూడెం మున్సిపల్ పాలకవర్గ సాధారణ సర్వసభ్య సమావేశం

కొత్తగూడెం, జనవరి 27 - ప్రభాతవార్త:

కొత్తగూడెం మున్సిపాలిటీ పురపాలక సంఘ సాధారణ సర్వసభ్య సమావేశం చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాలకవర్గం ఏర్పడి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పట్టణ ప్రజలు, సిబ్బంది వారికి శుభాకాంక్షలు తెలిపారు. 36 వార్డుల్లో కోతులను, కుక్కలను పట్టేందుకు రూ.4 లక్షలు, శానిటేషన్ పనులకు ఉపయోగించే స్వచ్ఛ ఆటో ట్రాలీలు, ట్రాక్టర్లు, జేసీబీ తదితర వాహనాల మరమ్మతులకు రూ.5 లక్షలు, పర్యావరణ కాలుష్య నివారణ చర్యల్లో భాగంగా గణేష్ మట్టి ప్రతిమలను పంపిణీ చేసిన బిల్లు మొత్తం లక్ష రూపాయలను సాధారణ నిధుల నుంచి చెల్లించేందుకు ఆమోదించారు. మున్సిపాలిటీకి హైకోర్టు కేసులకు సంబంధించిన అడ్వకేట్ లీగల్ చార్జీలు లక్ష రూపాయలను, కిన్నెరసాని నీటి సరఫరా పైప్‌లైన్లపై ఏర్పడిన లీకులను సరి చేసినందుకు అయిన ఖర్చులకు సంబంధించి పలు ఆమోదాలు చేశారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్, కమిషనర్ రఘు, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.




# ఘనంగా టీబీజీకేఎస్ ఆవిర్భావ దినోత్సవం



కొత్తగూడెం, జనవరి 27 - ప్రభాతవార్త: సింగరేణి కొత్తగూడెం ఏరియా జీకేవోసీలో ఉదయం 8 గంటలకు, పీవీకే5లో ఉదయం 10 గంటలకు, అనంతరం రామవరంలోని టీబీజీకేఎస్ కార్యాలయంలో శనివారం టీబీజీకేఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీబీజీకేఎస్ 11మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణ పాల్గొని జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 2003 టీబీజీకేఎస్ ఆవిర్భవించిన నాటి నుంచి నేటి వరకు అంచలంచెలుగా ఎదుగుతూ కార్మికులకు, తెలంగాణ మొదటి సీఎం కేసీఆర్, టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో సాధించి పెట్టడం జరిగిందన్నారు. మొన్న జరిగిన ఎన్నికల్లో కొంతమంది నాయకులు అనేక పదవులు అనుభవించి ఎలక్షన్ మూడు రోజులు ఉంది అనంగా యూనియన్‌ను నట్టేట ముంచి వెళ్లడం జరిగిందన్నారు. ఈ యూనియన్‌లోకి వచ్చిన నాడు పదవుల కోసమే రావడం జరిగిందని, వేరే యూనియన్‌లోకి పదవుల కోసమే వెళ్లడం జరిగిందని, మా యూనియన్‌కి జరిగిన విధంగానే ఆ యూనియన్‌కు కూడా వచ్చే పరిస్థితి ఉంటది కాబట్టి ఆ యూనియన్‌లోని నాయకత్వం జాగ్రత్తగా ఉండాల్సిందిగా కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గడప రాజయ్య, రవికుమార్, విజయ్, వెంకటేష్, గణేష్, ఆంజనేయులు, సీతారాములు, మురళి, రామస్వామి, వెంకటేశ్వర్లు, కిరణ్, రాజ్‌కుమార్, సూరిబాబు, దొమ్మేటి నాగేశ్వరరావు, దేవదానం, రాంకుమార్, ఖాజాబక్ష్, షరీఫ్, బాబుజాన్, సాగర్, సిద్దార్థ, కరుణాకర్‌లు పాల్గొన్నారు.

## కూచిపూడి డాన్స్‌లో పాల్వంచ విద్యార్థిని ప్రతిభ



పాల్వంచ, జనవరి 27 - ప్రభాతవార్త: మొవా గార్డెన్స్ డాక్టర్ ఏఎస్ రావు నగర్ హైదరాబాద్‌లో జరిగిన నృత్యాంజలి సీజన్1లో కూచిపూడి డాన్స్ విభాగంలో పాల్వంచలోని శ్రీచైతన్య పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న విద్యార్థిని కాటేపల్లి గుణశ్రీ అద్భుత ప్రగతిభ కనపర్చి మెమోంటో, గోల్డ్ మెడల్, సర్టిఫికెట్ సాధించింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఇస్మాయిల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్ నాగేశ్వరరావు, తల్లిదండ్రులు కిషోర్‌బాబు, శైలజ, నాట్య గురువు వరలక్ష్మీలు అభినందించారు.

## రేపు మండల సర్వసభ్య సమావేశం

లక్ష్మీదేవిపల్లి, జనవరి 27 - ప్రభాతవార్త: మండలంలోని లోతువాగు రైతు వేదికలో ఈ నెల 29వ తేదీ సోమవారం నాడు లక్ష్మీదేవిపల్లి మండల సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో రమేష్ తెలిపారు. ఉదయం 11 గంటలకు ఈ సమావేశం జరగనుందని, గౌరవ సభ్యులు, మండల స్థాయి అధికారులు అందరూ హాజరుకావాలని కోరారు.

## కిన్నెరసాని మంచినీటిని ప్రతీరోజు సరఫరా చేయాలి

**- బీఎస్పీ జోనల్ ఇంచార్జి యెర్రా కామేష్**



పాల్వంచ, జనవరి 27 - ప్రభాతవార్త: జిల్లా కేంద్రమైన కొత్తగూడెం మున్సిపాలిటీలో కిన్నెరసాని మంచినీటిని ప్రతీరోజు సరఫరా చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ పార్లమెంట్ జోనల్ ఇంచార్జి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. పట్టణంలోని రోజుల తరబడి కిన్నెరసాని తాగునీరు రాక మంచినీటి కోసం ప్రజలు అల్లాడుతుంటే ఎమ్మెల్యే మున్సిపల్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని, మున్సిపల్ పాలకపక్ష, ప్రజాప్రతినిధులు ప్రజా సమస్యల కోసం కాకుండా కాంట్రాక్టర్ల కోసం, కుర్చీల కోసం పాకులాడుతున్నారని విమర్శించారు. గంధం మల్లికార్జున్‌రావు, శనిగరపు నిరంజన్‌కుమార్, సందీప్, నౌతన్‌లు పాల్గొన్నారు.

## టీఎస్‌యుటీఎఫ్ టీఎస్‌టిటిఎఫ్ క్యాలెండర్ల ఆవిష్కరణ

ఆళ్లపల్లి జనవరి27 ప్రభాతవార్త:



మండలకేంద్రంలో శనివారం ఉపాధ్యాయుల సంఘాల టీఎస్‌యుటీఎఫ్ టీఎస్‌టిటిఎఫ్ క్యాలెండర్ల ఆవిష్కరణ స్థానిక మండల విద్యాశాఖ అదికారి పి కృష్ణయ్య వైస్ ఎంపిపి రేసు ఎల్లయ్య ప్రధానోప్యాధ్యాయులు భావ్‌సింగ్ బాబు లాల్ చే అవిష్కరించారు. టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఇస్లావత్ అతిరామ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు పారిశుద్ధ్యకార్మికులను నియమించాలని మధ్యాహ్న బోజన కార్మికుల వేతనాలు పెంచుతూ వారికి బకాయిలు వెంటనే చెల్లించాలని ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేస్తున్నామని వారు అన్నారు. మండల ఉపాధ్యక్షులు కృష్ణ జిల్లా టీపిటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగరాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## 13 కేజీల ఎండుగంజాయి పట్టివేత

పాల్వంచ క్రైం, జనవరి 27 - ప్రభాతవార్త: ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు ఖమ్మం డివిజన్ డిప్యూటీ కమీషనర్ ఇచ్చిన గంజాయి యాక్షన్ ప్లాన్‌లో భాగంగా జిల్లా ఆబ్కారీ అధికారి జానయ్య, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కరంచంద్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ద్విచక్రవాహనంపై తరలిస్తున్న 13 కేజీల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా టాస్క్‌ఫోర్స్ సీఐ నాగేశ్వరరావు తెలిపారు. ఎండు గంజాయి అక్రమ రవాణా సమాచారం మేరకు పాల్వంచ పెద్దమ్మతల్లి గుడి వద్ద వాహన తనిఖీలు జరుపుతుండగా ఒక సుజుకి యాక్సెస్ 125 బండిమీద ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా వసునతండగా వారిని నిలువరించి తనిఖీ చేయగా వారి వద్ద 13 కేజీల గంజాయి పట్టుబడింది. వీటి విలువ మార్కెట్‌లో రూ.3.25 లక్షలు ఉంటుందని సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గౌతమ్, సిబ్బంది రామకృష్ణ గౌడ్, వెంకట నారాయణ, గురవయ్య, సుమంత్‌లు పాల్గొన్నారు.



## మంత్రి పొంగులేటిని కలిసిన ఐఎన్‌టీయూసీ నేతలు

కొత్తగూడెం, జనవరి 27 - ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని సింగరేణి కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, కార్పోరేట్ ఉపాధ్యక్షుడు పితాంబరంలు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తమపై నమ్మకంతో తమను ఏరియా, కార్పోరేట్ ఉపాధ్యక్షులుగా నియమించినందుకు మంత్రికి పుష్పగుచ్చాలు అందించి శాలువ కప్పి సత్కరించారు. కార్మికుల సమస్యల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తామని, ఐఎన్‌టీయూసీ నియమాలను తూచా తప్పకుండా అమలు చేస్తామని అన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

పాల్వంచ, జనవరి 27 - ప్రభాతవార్త:



రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో స్టేట్ మహాసభ క్యాలెండర్‌ను శనివారం పాల్వంచ పట్టణంలో పాల్వంచ పట్టణ అధ్యక్షుడు చలువాది ప్రకాష్, మండల అధ్యక్షుడు తాటికొండ సురేష్‌ల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. రాష్ట్ర, జిల్లా, పట్టణ నాయకులు డాక్టర్ పెండ్యాల రోజాలక్ష్మీ, చలువాది రాజ్యలక్ష్మీ, దారం శ్రీనివాసరావు, ఉప్పల వెంకటేశ్వర్లు, డోగుపర్తి నగేష్ కుమార్, కొదుమూరి దయాకర్‌రావు, కుక్కడపు రామారావు, మోటమర్రి కాంతారావు, ఆరెంజ్ మెడికల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మెగాస్టార్‌కు పద్మవిభూషణ్ అవార్డు ప్రకటించినందున సంబురాలు

పాల్వంచ రూరల్, జనవరి 27 - ప్రభాతవార్త: ప్రముఖ సినీ హీరో మెగాస్టార్ చిరంజీవికి పద్మవిభూషణ్ అవార్డు ప్రకటించిన సందర్భంగా ఖాసీం న్యూ పాల్వంచ మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు ఖాసీం ఆధ్వర్యంలో స్థానిక పూర్ణ హోటల్‌లో సంబురాలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కాంపెల్లి కనకేష్, చింతా నాగరాజు, డాక్టర్ సింధు, పాకాలపాటి రోషయ్యలు పాల్గొని కేక్ కట్ చేశారు. చిరంజీవి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మెగాస్టార్‌కు పద్మవిభూషణ్ అవార్డు రావడం పట్ల చాలా సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మోలా, బాషా, శ్రీను, హరి, మీరా బాషా, ప్రసాద్, అఖిల్ పాల్గొన్నారు.



# యాదవులకి న్యాయం చేస్తా

**ప్రజా ప్రభుత్వంలో అన్ని పథకాలు అందిస్తాం : ఎంఎల్ఏ జారె**

**దమ్మపేట రూరల్,జనవరి27 ప్రభాతవార్త :** గత ప్రభుత్వ హయాంలో గొర్రెల పథకం కోసం ఎవరైతే యాదవులు కష్టనష్టాల కోర్చి,ఆభరణాలు తాకట్టులు పెట్టి గొర్రెల సబ్సిడీ పథకం కోసం డిడిలు చెల్లించి మోసపోయారో వారికి తిరిగి ఈ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో వందశాతం న్యాయం చేస్తానని అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ మాట ఇచ్చారు. శనివారం సాయంత్రం స్థానిక మల్లారం రైతువేధిక లో ఏర్పాటు చేసిన యాదవ సంఘ క్యాలండర్ ఆవిష్కరణకు ఆయన ముఖ్య అతిధులుగా విచ్చేశారు. ముందుగా ఎంఎల్ఏ కు యదవ సంఘం మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండల యాదవ సంఘం అధ్యక్షులు జోనెబోయిన శ్రీనివాసరావు శాలువాతో సత్కరించారు. పుష్పగుచ్ఛం అందించి ఘనంగా స్వాగతించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎంఎల్ఏ మాట్లాడారు. నీతి,నిజాయితీలకు మారుపేరుగా ఆనాడు మహాభారతంలో శ్రీకృష్ణ వంశంలో జన్మించిన యాదవులకు ఈ కాంగ్రెస్ ప్రజా పాలనలో న్యాయం చేకూరుతుందని అన్నారు. ముఖ్యంగా అశ్వారావుపేట నియోజకవర్గం గిరిజన వర్గానికి కేటాయించ బడినప్పటికీ అడవిలో తరచుగా యాదవులు, గిరిజనులు వారి



వారి కులవృత్తిరీత్యా సత్సంబంధాలను కొనసాగిస్తున్నారన్నారు. విద్య, వైధ్యం విషయాలకొస్తే ఆ రెండూ విషయాలు రెండు కళ్ళు లాంటివని నిరుపేదలకు ఆ రెండూ అత్యంత కీలకమైనవని అన్నారు. ఇప్పుడిప్పుడే మారుమూల పల్లెల్లో ఉన్న యాదవులందరూ రాజకీయంగా చైతన్య వంతులవుతున్నారని అన్నారు. ఏ మాత్రం అవకాశం ఉన్నా అర్హతకలిగిన ఏ యాదవ సోదరీ సోదరులైన రాజకీయ, విద్యా, వైధ్య అవసరాలకోసం తనను ఎప్పుడైనా సంప్రదించవచ్చునన్నారు.

**గతంలో నన్ను ఎలా పలకరించారో.. అలాగే అన్నా అని పిలవండి :**

నేను ఎంఎల్ఏ కాకముందు నన్ను ఎలా పిలిచి ఆప్యాయతానురాగాలు పంచారో అదేవిధంగా ఇప్పుడు ఎంఎల్ఏ అయిన తర్వాత కూడా అదే చనువుతో అందరూ వ్యవహరించాలన్నారు. ఎంఎల్ఏ ఐతే పెద్ద గొప్పేమీ కాదని, ప్రజలకు సేవ చేయడానికి అది ఒక రాజకీయ ప్రతినిధిగా చట్టసభలలో ప్రజా సమస్యలపై మాట్లాడే అవకాశాన్ని ప్రజలు ఇవ్వడమే అన్నారు. నేను ఎంఎల్ఏ గా ఐతే ఎవరైతే తమకు న్యాయం జరుగుతుందని భావించారో వారికి అన్ని సమయాలలో నా వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. పశువుల కోసం, గొర్రెల కోసం యాదవులు అడిగిన ప్రభుత్వ భూమిని అతి త్వరలోనే అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేస్తానన్నారు. ఈ ఐదు సంవత్సరాల కాలంలో ఎంతైతే అవకాశం ఉంటుందో అంతంగా అన్ని వర్గాల ప్రజలను ఆధుకుంటానని, ఎప్పుడు అర్ధరాత్రి, అపరాత్రి తేడా లేకుండా తన క్యాంపు కార్యాలయానికి ఫోన్ చేసినా సమాచారం అందుకున్న అర్ధగంటలోనే స్పందిస్తా నన్నారు. ఇది ప్రజలు ఇచ్చిన అవకాశం కాబట్టి ప్రజలకు సేవ చేయడానికే ఉపయోగిస్తానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కౌడగాని పరమేష్ యాదవ్,కార్యదర్శి వల్లెపు యాకయ్య,టిపిసిసీ సభ్యులు నాగ సీతారాములు, జిల్లా నాయకులు గోసి రామారావు, అల్లాడి పుల్లారావు,మండల అధ్యక్షుడు జోనెబోయిన శ్రీనివాసరావు, కార్యదర్శి నూనె శ్రీనివాసపరావు,రాచూరి వేణుగోపాల్, గోపాలరావు,మల్లాది గంగరాజు, చక్కిరాల మల్లేశ్వరరావు, మానికల సుబ్బారావు,దొడ్డాకుల పృద్వీరాజ్,బొట్టా సత్యనారాయణ,మాదాసు శ్రీనివాసరావు, ప్రశాంత్, సాయిల నర్సి,గోళ్ళ వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# వైద్య సిబ్బంది నిర్వాకంతో తల్లీ బిడ్డల మృతి

**- తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన ఎమ్మెల్యే కూనంనేని**

**కొత్తగూడెం, జనవరి 27 – ప్రభాతవార్త:** పట్టణంలోని రామవరంలో ఉన్న మాతాశిశు సంరక్షణ వైద్యశాలలో ఈ నెల 24వ తేదీన మంగళవారం తల్లిబిడ్డల మృతికి కారణమైన విషాద సంఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ఆ కుటుంబానికి తగిన న్యాయం చేయాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కోరారు.



సీఎం రేవంత్‌రెడ్డికి, సంబంధిత అధికారులకు ఒక లేఖ ద్వారా తెలియజేశారు. పురిటి నొప్పులతో ప్రసవానికి వచ్చిన చింతాల సింధు (23) మాతా శిశు కేంద్ర వైద్య సహాయం అందించడంలో సిబ్బంది ఆలసత్వం వల్ల ప్రసవానంతరం తల్లిబిడ్డ ఇద్దరూ మరణించారని సాంబశివరావు ఆ లేఖలో పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో భద్రత భరోసా కల్పించడంలో వైద్య సిబ్బంది అలసత్వ ప్రదర్శిస్తున్నారని, ఈ సంఘటన ప్రజలలో ప్రభుత్వ వైద్యశాలలపై అపనమ్మకాలను పెంచే ప్రమాదం ఉందని సాంబశివరావు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన మృతురాలి ఇంటికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాలులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.



## అనుమతులను రద్దు చేయాలంటూ కలెక్టర్‌కు నివేదిక

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** దుమ్ముగూడెం మండలం చెరుపల్లి గ్రామసమీపంలో సర్వే నెంబర్ 35/1పీలో నిబంధనలకు విరుద్ధంగా మహా లక్ష్మి మినరల్స్ లైసెన్స్ జారీ చేసిన సంఘటనపై దుమ్ము గూడెం తహసిల్దార్ శనివారం విచారణ చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా ఏజెన్సీ ఏరియాలో ఏకపక్షంగా ఎలాంటి అనుమతులు లేకుండా వ్యవసాయ భూమిలో వ్యవసాయేతర పనులకు డిప్యూటీ డైరెక్టర్ మైండ్స్ అండ్ జియాలజీ జారీ చేసిన మినరల్ డీలర్ రిజిస్ట్రేషన్ లైసెన్స్ రద్దు చేయుట గురించి మినరల్ రూల్స్ 2000 ప్రకారం తదుపరి చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్‌కు దుమ్ము గూడెం తహసిల్దార్ శనివారం ఒక నివేదికను పంపించారు.

## నిలిచిపోయిన ఎల్ఎల్‌రోడ్డు పనులు ప్రారంభం

**-అటవీ అనుమతులు లేక గతంలో రెండు కిలోమీటర్లు ఆగిన రోడ్డు పనులు**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** దుమ్ముగూడెం మండలంలోని రెండవ అతిపెద్ద రహదారి ములకపాడు టూ కొత్తపల్లి ఆర్ అండ్ బీ రోడ్డు విస్తరణ పనులు ఇటీవల జరిగాయి. కాగా మధ్యలో ఉన్న ఆర్లగూడెం టూ లచ్చిగూడెం గ్రామ శివారు వరకు అటవీ అనుమతులు లేక రోడ్డు విస్తరణ పనులు నిలిచిపోయాయి. 20 కిలోమీటర్ల మేరకు సుమారు రూ.20కోట్ల నిధులతో ఇటీవల ఈ రోడ్డు విస్తరణ పనులను ఆర్ అండ్ బీ అధికారులు చేపట్టారు. రోడ్డు విస్తరణ



పనులు దాదాపు పూర్తి అవ్వగా అటవీ అనుమతులు లేక రెండు కిలోమీటర్ల మేర మధ్యలో రోడ్డు విస్తరణ పనులు నిలిచిపోయాయి. ఈ లోగా ఎన్నికలు రావడంతో అధికారులు రోడ్డు పనులను నిలుపుదల చేశారు. కాగా అటవీ అనుమతులు రాకపోవడంతో పాత రోడ్డుపైనే నిర్మాణ పనులను అధికారులు మొదల పెట్టారు. పాత రోడ్డుపై ఉన్న బీటీని తొలగించి పనులను మొదలుపెట్టారు. ఈ రెండు కిలోమీటర్ల మేరకు రోడ్డు నిర్మాణం పూర్తి అయితే ఏజెన్సీలోని అనేక గ్రామాల ప్రజలకు రహదారి సౌకర్యం అందుబాటులోకి వస్తుంది.



## చిన్నారుల్లో ప్రతిభ అమోఘం

**-గురుదేవ్ విద్యాలయ వార్షికోత్సవంలో ప్రిన్సిపాల్ హెచ్.జీ.వీ.ప్రసాద్**

**చర్ల, ప్రభాతవార్త :** చిన్నారుల్లో అపారమైన ప్రతిభా పాతవాలు దాడి ఉన్నాయని, వారిలోని నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు కృషి చేయాలని గురుదేవ్ విద్యాలయ ప్రిన్సిపాల్ హెచ్‌జీవీ గిరిప్రసాద్ అన్నారు. గురుదేవ్ విద్యాలయం వార్షికోత్సవం పాఠశాల ప్రాంగణంలో రెండు రోజుల పాటు ఘనంగా జరిగింది. శనివారం సాయంత్రం ముగింపు కార్యక్రమంలో ఆయన విద్యార్థిని, విద్యార్థునుల తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రసంగించారు. పాఠశాలలో ఉన్నంత వరకు ఉత్తమ విద్యతో పాటు క్రమశిక్షణను నేర్పిస్తామని అదేవిధంగా ఇంటిదగ్గర కూడా తల్లిదండ్రులు పిల్లలు మంచి క్రమశిక్షణ అలవర్చుకునే విధంగా కృషి చేయాలని అన్నారు. రెండు రోజుల పాటు పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు వేసిన నృత్యాలు, పాటలు, వివిధ వేషధారణలు పలువురిని అలరించాయని అన్నారు. పాఠశాల స్థాపించిన అనతికాలంలోనే మంచి ఆధరణ పొందిందని, అందుకు కృషిచేసిన పాఠశాల ఉపాధ్యాయులను ఆయన అభినందించరు. చిన్నారుల్లో మంచినైపుణ్యం దాగి ఉందని, వారిలో ఉన్న ప్రతిభను వెలిసి తీసి వారి ఉన్నతికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు, సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## డీఐజీ సుమతిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :** శనివారం ఐటీసీ విశ్రాంతి భవనంలో జిల్లాకు విచ్చేసిన స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు బీ.సుమతిని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల మర్యాదపూర్వకంగా కలిశారు. ముందుగా



మొక్కను అందించి ఘనస్వాగతం పలికారు. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో నెలకొన్న పలు అంశాలపై చర్చించారు.

## చెకుముకి ప్రతిభ పరీక్షల్లో లిటిల్‌ఫ్లవర్స్ విద్యార్థుల ప్రతిభ

**భద్రాచలం అర్భన్, ప్రభాతవార్త :** జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయిలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్టులో ప్రైవేటు స్కూల్ మండల స్థాయిలో ప్రథమ బహుమతి లిటిల్‌ఫ్లవర్స్ హై స్కూల్ మెడికల్ కాలనీ, ద్వితీయ బహుమతి లిటిల్‌ఫ్లవర్స్



హై స్కూల్ తాతగుడి సెంటర్ విద్యార్థిని, విద్యార్థులు సాధించడం పట్ల లిటిల్ ఫ్లవర్స్ యాజమాన్య కరస్పాండెంట్ మాగంటి శ్రీనివాసవరప్రసాద్, మాగంటి రమేష్‌బాబు విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు ఇటువంటి టాలెంట్ టెస్టులు ఎంతగానో ఉపయోగపడతాయని కొనియాడారు. ముందు ముందు కూడా ఇలాంటి పోటీ పరీక్షల్లో పాల్గొని తమ తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తేవాలని కృషి ఉంటే ఏదైనా సాధించవచ్చునని, కనుక విద్యార్థులకు చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని కోరారు. ఈ సందర్భంగా బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బీఎస్ఆర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ అభివృద్ధిపై ప్రణాళిక శిక్షణ కార్యక్రమం



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**
బూర్గంపహాడ్ మండలంలో మొరంపల్లిబంజర రైతు వేదిక నందు ఐటీసీ బంగారు భవిష్యత్తు, వాష్ సంస్థలు సంయుక్తంగా డీఎల్‌పీవో ఆధ్వర్యంలో గ్రామకార్యదర్శులకు గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారు చేయడంపై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎన్ఐఆర్‌డీ హైద్రాబాద్ నుండి శిక్షకుడిగా కే.ఉపేందర్ విచ్చేసి గ్రామకార్యదర్శులకు ఏఏ అంశాలను పరిగణలోకి తీసుకుని గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికను తయారు చేయాలో వివరించి శిక్షణ ఇచ్చారు. డీఎల్‌పీవో పవన్ మాట్లాడుతూ .. ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు, కార్యదర్శుల విధినిర్వహణ, అభివృద్ధి తయారీలలో ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు ఐటీసీ వారు ఏర్పాటు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. ఐటీసీ ఛీఫ్ మేనేజర్ చెంగల్‌రావు మాట్లాడుతూ .. ఐటీసీ చుట్టుపక్కల గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిసున్నామని, శిక్షణ అనంతరం గ్రామస్థాయిలలో తయారు చేసిన ప్రణాళికలను, లక్ష్యాలను సాధించడానికి తమ వంతు కృషి చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి డీఎల్‌పీవో పవన్, బూర్గంపహాడ్ ఎంపీవో సునీల్‌శర్మ, అశ్వాపురం ఎంపీవో శ్రీనివాసరావు, ఐటీసీ ఎమ్మెస్కె ప్రోగ్రాం మేనేజర్ జయప్రకాష్, వాష్ పీవో విజయ్, బూర్గంపహాడ్, అశ్వాపురం, దుమ్ముగూడెం మండలాల గ్రామపంచాయతీ కార్యదర్శులు, వాష్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.






## సౌత్ ఇండియా వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన రెజొనెన్స్ శ్రీనగర్ విద్యార్థినికి అభినందన

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**ఖమ్మం విద్యా విభాగం, జనవరి 27, ప్రభాతవార్త ః**
శ్రీనగర్ కాలనీ రెజొనెన్స్ స్కూల్ విద్యార్ధిని డి శ్రీవల్లి 9వ తరగతి రాష్ట్ర స్థాయిలో జరిగిన బాలల వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతిభ చూపించి సౌత్ ఇండియా వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక కావడం పట్ల తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేకంగా శనివారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఖమ్మం జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి , రాష్ట్రసాయి నుంచి దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనకు శ్రీవల్లి ఎన్నిక కావడం గొప్ప విషయమని, ఈ ప్రాజెక్టు వల్ల తల్లిదండ్రులు వారి వారి పనులు చేసుకుంటూ శిశువుల పర్యవేక్షణకు బేబి మానిటరింగ్ సిస్టమ్ ఎంతో అద్భుతమైన పరిష్కారాన్ని చూపిస్తుందని కొనియాడారు. గొప్ప కీర్తిని పొందేవిధంగా విద్యార్థులకు చక్కటి శిక్షణను ఇస్తున్న రెజొనెన్స్ శ్రీనగర్ స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధకారి సోమశేఖర్‌శర్మ శ్రీవల్లిని అభినందించారు. ఈ సందర్భంగా రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ... ఉన్నత ఆశయాలతో నాణ్యమైన విద్యా ప్రమాణాలతో విద్యార్ధులలో దాగిన అంతర్గత శక్తులను వెలికితీస్తూ విద్యను సామాజిక సమస్యలకు పరిష్కారాలను చూపే విధంగా నూతన ఆవిష్కరణలకు అనుకూలంగా విద్యాబోధన చేస్తూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్దే ధ్యేయంగా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రెజొనెన్స్ ప్రధానోపాధ్యాయులు ఎం ప్రసన్నరావు, ఉపాధ్యాయులు శ్రీవల్లికి అభినందనలు తెలిపారు.



## విద్యుత్ రంగంలో కార్మికులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు తక్షణం పరిష్కరించాలి

### టీఎస్‌యుఈఈయు సిఐటియు డిమాండ్

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
ఖమ్మంలో టీఎస్‌యుఈఈయు సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా జనరల్ బాడీ సమావేశం జరిగింది. సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు కె.ఈశ్వరరావు సీఐటీయు, ఖమ్మం జిల్లా, ఖమ్మం ప్రధాన కార్యదర్శి కళ్యాణపు వెంకటేశ్వరరావు, కంపెనీ కార్యదర్శి ఎం.ప్రసాద్, జిల్లా అధ్యక్షులు బి.పుష్పరాణి, కార్యదర్శి, కామినేని నాగేశ్వరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ దొడ్డ వెంకటలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరీని క్యాలెండర్‌లో ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డివిజన్ నాయకులు, పిసిఎ మీటర్ రీడింగ్ కార్మికులు, అర్టిజన్, అన్ మాన్ ఎస్‌పిఎం, జెఎల్‌ఎం, ఐఎం, ఎల్ఐ, యూడీసీ, జేఏఓ, ట్రాన్స్‌కో, సీబీడ్ తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పలు డిమాండ్లను చేయడం జరిగింది. ముఖ్యంగా పసు రేటు కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని ఆర్టిజన్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, 2014 బ్యాచ్ జేఎల్‌ఎం కార్మికులకు ఏరియర్ ఇవ్వాలని, ఎన్పీడీసీఎల్‌లో ఖాళీ అయిన పోస్టులను భర్తీ చేయాలని, ఆగిపోయిన ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలని, అందరికీ పెన్షన్ సౌకర్యం కల్పించాలని, సబ్ స్టేషన్, ఫీల్డ్‌లో కార్మికుల కొరతను పూరించాలని, రిటైర్ అయిన కార్మికులను మరల నియమించకుండా ఆ స్థానంలో అర్హత కలిగిన మీటర్ రీడర్‌లో బిల్ కలెక్టర్‌లు అనుమాన్ కార్మికులను నింపాలని, రాబోవు ఉద్యోగ నోటిఫికేషన్ వీరికి అవకాశం కల్పించాలని, సమావేశం డిమాండ్ చేసింది. విద్యుత్ ఉద్యోగులకు తక్షణం డిఏ ఇవ్వాలని సమాశేం తీర్మానం చేసింది.

## గ్రంథాలయాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్



**కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 27 – ప్రభాతవార్త:**
కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ శనివారం పర్సన్ ఇంచార్జి స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ మధుసూధన్ రాజు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. 2024న25 బడ్జెట్‌తో పాటు గ్రంథాలయ అభివృద్దికి సంబంధించిన పలు అంశాలను తీర్మానించడం జరిగిందని చెప్పారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీ నుంచి రావాల్సిన సెస్ బకాయిల వివరాలపై నివేదిక అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఆర్‌వో శ్రీనివాస్, డీపీవో రమాకాంత్, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వరచారీ, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి మంజువాణి, ఆఫీస్ ఇంచార్జి నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న గ్రంథాలయాన్ని పరిశీలించారు.

## చెకుముఖి టాలెంట్ టెస్టులో బ్రిలియంట్ విద్యార్థుల ప్రభంజనం



**సారపాక, ప్రభాతవార్త :**
సారపాక బ్రిలియంట్ విద్యాసంస్థల విద్యార్థులు ఎన్.వెంకటసాయిగణేష్, టీ.భవ్యశ్రీ, కే.ఆనందవర్షిణి శనివారం మండల స్థాయి చెకుముఖి టాలెంట్ టెస్టులో ప్రథమ బహుమతులు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా బ్రిలియంట్ విద్యాసంస్థల అధినేత బీఎన్‌ఆర్ విద్యార్థులను అభినందించారు. అనంతరం బీఆర్ఎస్ మాట్లాడుతూ .. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు ఇటువంటి టాలెంట్ టెస్టులు ఎంతగానో ఉపయోగపడతాయని కొనియాడారు. ముందు ముందు కూడా ఇలాంటి పోటీ పరీక్షల్లో పాల్గొని తమ తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తేవాలని కృషి ఉంటే ఏదైనా సాధించవచ్చునని, కనుక విద్యార్థులకు చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని కోరారు. ఈ సందర్భంగా బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బీఎన్‌ఆర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు పెరిక కుల ఆత్మీయ సమ్మేళనం

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
నగరంలో ఆదివారం ఉదయం 10 గంటలకు స్థానిక ప్రకాష్ నగర్ బ్రిడ్జి దగ్గర కాళ రామారావు మామిడి తోటలో జరిగే ఖమ్మం జిల్లా పెరకకుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నారని ఖమ్మం జిల్లా అధ్యక్షులు గజ్జవెల్లి సత్యనారాయణ తెలిపారు. ఈ సమ్మేళనకు ముఖ్యఅతిధులుగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పెరక కుల బిడ్డ ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయలి శంకర్, రాష్ట్ర సంఘ అధ్యక్షులు మద్దా లింగయ్య, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రామ్, మాజీ ఎమ్మెల్యే భద్రయ్య, గటిక విజయకుమార్, ఉమ్మడి ఖమ్మం జిల్లా పెరిక సంఘం నాయకులు తదితరులు పాల్గొంటారని అన్నారు. కావున ఖమ్మం జిల్లాలోని వివిధ గ్రామాల కుల బంధువులు, నగరంలోని కుల బంధువులు, అధిక సంఖ్యలో పాల్గొని ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి సోమిశెట్టి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి చింతల లింగేశ్వరరావు, ఖమ్మం నగర అధ్యక్షులు గజ్జల వెంకన్న, కార్యదర్శి మలల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్‌కు బేబీమూన్ విద్యార్థులు

**ఖమ్మం విద్యా విభాగం, జనవరి 27, ప్రభాతవార్త ః**




ఇండియన్ బ్రిలియంట్ వారి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన పోటీ పరీక్షల్లో బేబీ మూన్ విద్యార్ధులు రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ కేసా వీరన్న, డైరెక్టర్ భాస్కర్ శనివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... చదువుతో పాటు ఇతర సమకాలిన అంశాల పట్ల ఆసక్తి కనబరిచటానికి మా ఉపాధ్యాయ బృందం కృషి ఎంతగానో ఉందన్నారు. గతంలో మా విద్యాసంస్థ నుండి ప్రపంచ వ్యాప్తంగా అనేక వేల మంది విద్యార్ధులు ఇంజనీర్లుగాను, డాక్టర్లు, సైంటిస్టులుగా స్దిరపడారని, భవిష్యత్తులో కూడా ఈ పోటీ ప్రపంచంలో మా విద్యార్ధులను ఉన్నత స్దాయిలో స్దిరపడటానికి సంస్కార వంతమైన సమాజంలో భాగస్వాములను చేయటానికి మాతో పాటు మా అధ్యాపక బృందం కృషి చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్ధులను అభినందించారు.




## ఎమ్మెల్యే పాయంను కలిసిన కృష్ణంరాజు

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 27 :



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును శనివారం మణుగూరులోని తన నివాసంలో ఇటీవల నూతనంగా మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షులుగా ఎన్నికైన వత్సవాయి కృష్ణంరాజు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియా జీఎంను కలిసిన ఏఐటీయూసీ నాయకులు



మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 27 :

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్‌ను శనివారం స్థానిక జీఎం కార్యాలయంలో ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి నాయకులు కలిసి మెడికల్, డిపెండెంట్ ఉద్యోగ నియామక పత్రాలు అందజేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. సాధారణ, సింగరేణి ఎన్నికల నేపథ్యంలో కారుణ్య నియామక పత్రాలతోపాటు ఇతర నియామక పత్రాలు అందజేయడంలో జాప్యం జరిగిందని ఈ నేపథ్యంలో యాజమాన్యం వెంటనే ఉద్యోగ నియామక పత్రాలు అందజేయాలని కోరారు. ఏరియా బ్రాంచి నాయకులు ఎంవీ రాంనర్సయ్య, మేకల ఈశ్వర్‌రావు, జానకీ ప్రసాద్, బీమ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.



## క్యాలెండర్లు ఆవిష్కరణ

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 27 :

పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజాభవన్‌లో స్కూల్ టీచర్స్ ఫెడరేషన్(ఎస్‌టీఎఫ్), ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్(ఏటీఎఫ్) నూతన సంవత్సరం క్యాలెండర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయా అసోసియేషన్ల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

### -పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన గుండాల మండలం వాసులు

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 27 :



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును శనివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గుండాల మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, ప్రజలు కలిసి పలు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. దీంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే పాయం పీఆర్, ఇరిగేషన్, విద్యుత్ శాఖల అధికారులకు ఫోన్ చేసి సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన జర్నలిస్టులు

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 27 :



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును శనివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్‌లో బూర్గంపాడు మండలానికి చెందిన జర్నలిస్టులు కలిసి ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే పాయం బూర్గంపాడు తహసీల్దార్‌కు ఫోన్ చేసి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కోసం భూమి కేటాయించాలని ఆదేశించారు. తొలుత ఎమ్మెల్యే పాయంకు పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి, చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, వెంకటరమణారెడ్డి, వెంకన్న, రవి, కోటి రెడ్డి, రమేష్, సుబ్బారెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 27 :



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్‌లో అనారోగ్యంతో బాధపడుతున్న వీరంరెడ్డి బ్రహ్మయ్యకు రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చెకుముఖి పోటీలు

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 27 :



మణుగూరు మండల కేంద్రంలో శనివారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు చెకుముఖి పోటీలు నిర్వహించారు. తొలుత ఎంఈవో వీరస్వామి, జెడ్పీ కో-ఎడ్యుకేషన్ హైస్కూల్ హెచ్ఎం ఎం.నాగశ్రీలు ప్రశ్నాపత్రాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల చెకుముఖి పోటీల కన్వీనర్లు మీరెడ్డి ఇంద్రసేనారెడ్డి, మీరా హుస్సేన్, శ్రీదేవి, కృష్ణమూర్తి, కృష్ణకుమారి, సుధాకర్, రవికుమార్, పరమయ్య, కోటేశ్వరరావు, కల్పన, ఛాయాదేవి తదితరులు పాల్గొన్నారు.

## తుళ్ళూరికి అభినందనల వెల్లువ

అశ్వాపురం,జనవరి27,ప్రభాతవార్త.



సంఘంలోని రైతులకు అత్యుత్తమ సేవలందించిన అశ్వాపురం ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం అధ్యక్షుడు తుళ్ళూరి బ్రహ్మయ్యకు అరుదైన గౌరవం దక్కింది.శుక్రవారం భద్రాద్రికొత్తగూడెం జిల్లా కేంద్రంలో నిర్వహించిన 75వ గణతంత్రదినోత్సవ వేడుకలలో కలెక్టర్ ప్రియాంక అల చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు.కలెక్టర్ చేతులమీదుగా అందుకున్న అరుదైన గౌరవానికి తుళ్ళూరికి రాజకీయనాయకులు బంధువులు స్నేహితులనుండి అభినందనలు వెల్లువెత్తాయి.శనివారం మండలకేంద్రంలో ఎంపీపీ ముత్తినేని సుజాత ఆధ్వర్యంలో జిల్లా మండల పరిషత్ కో ఆప్షన్‌సభ్యులు షరీఫుద్దిన్ ఎస్‌కే ఖదీర్ ముత్తినేని శ్రీనివాసరావు వేములపల్లి రమేష్ వార్డుసభ్యులు సవలం అనిల్ మొర్వినేని చంద్రకళ యువజన నాయకులు వలబోజు మురళి అక్కినపల్లి రమేష్ తుళ్ళూరి బ్రహ్మయ్యను కలసి శుభాకాంక్షలు తెలిపారు.

## మొక్కుబడిగా మండల పరిషత్ సర్వసభ్యసమావేశం

అశ్వాపురం,జనవరి27,ప్రభాతవార్త.




మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం మండలకేంద్రంలోని రైతువేదికలో ఎంపీపీ ముత్తినేని సుజాత అధ్యక్షతన మొక్కుబడిగా కొనసాగింది.సమావేశంలో మండల అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు.2024.25సంవత్సర గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికపై పలు అంశాలు చర్చించారు. సమావేశంలో ఎంపీటీసీలు సర్పంచులు ఎంపీడీఓ వరప్రసాద్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా సాయిబాబా ఆలయం ప్రథమ వార్షికోత్సవం

అశ్వాపురం,జనవరి27,ప్రభాతవార్త.

మండలకేంద్రంలోని కాలువబజార్‌లో అశ్వాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్స్‌పాల్ ఎన్ సత్యప్రకాష్ ఆధ్వర్యంలో నిర్మించిన షిర్డి సాయినాథుని ఆలయంలో ప్రథమ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు.శనివారం వేకువజామునుండే ఆలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు జరిపించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ ముత్తినేని సుజాత హాజరైనారు.అనంతరం ఆలయసమీపంలోని మూడు ప్రదేశాలలో మహిళలకు ముగ్గులపోటీలు నిర్వహించారు.జగదాంబ బజార్‌లో నిర్వహించిన ముగ్గులపోటీలో విజేతగా నిలిచిన కన్నెగంటి సంధ్యకు బొల్లం ఐలయ్య దంపతులు,మహాలక్ష్మి స్తంభాల వద్ద జరిగిన పోటీలలో ప్రథమ విజేతగా నిలిచిన రమకు నంబూరి వెంకన్న దంపతులు సాయిబాబా ఆలయంవద్ద జరిగిన పోటీల విజేత ప్రత్యూషకు శెట్టిపల్లి వెంకటమ్మ కోడిపాక భారతి బహుమతులు అందజేశారు.



# యువత తలుచుకుంటే అసాధ్యమంటూ ఏదీ ఉండదు..

## -సృజనోత్సవ్ సంబురాలతో హోరెత్తిన ప్రియదర్శిని విద్యార్థులు-ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి తుమ్మల





**-ప్రియదర్శిని సృజనోత్సవ్ అదరహో**

ఖమ్మం విద్యా విభాగం, , ప్రభాతవార్త : యువత తలుచుకుంటే అసాధ్యమంటూ ఏదీ ఉండదని, యువత గమనాన్ని గమ్యాన్ని మార్చగల ఏకైక ఏదిక కళాశాలేనని ఆ దిశగా కృషి చేస్తున్న ప్రియదర్శిని విద్యాసంస్థల అధినేత కాటేపల్లి నవీన్ అభినందనీయుడని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏ స్థాయికి చేరుకోవాలన్నా సంకల్పంతోనే సాధ్యమని ఎన్ని అడ్డంకులు అవరోధాలు వచ్చినా సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని యువతకు పిలుపునిచ్చారు. 2రోజుల పాటు ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో సృజనోత్సవ్ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.... మన జీవిత కాలంలో ఎంత గొప్పగా ఎదుగుతామో... అంతే విలువలతో సమాజానికి మన వంతు సేవ చేయాలని హితవు పలికారు. కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ఆచార్య టి రమేష్ మాట్లాడుతూ.... సాంకేతిక సాంస్కృతికత రెండిటిని మేళవించి ఉత్సవంగా ఒకే వేదికపైకి తెచ్చి ఇంత గొప్ప వేదిక యువతకు ఇవ్వటం అభినందనీయమన్నారు. ప్రముఖ కవి, ఫేమా కన్వీనర్ మువ్వా శ్రీనివాసరావు మాట్లాడుతూ... కరోనా అనంతరం పరిస్థితులను వేగవంతంగా ఎదుర్కొని విద్యార్థులను విజేతలుగా నిలబెట్టటానికి ప్రియదర్శిని విద్యా సంస్థలు చేస్తున్న కఠోర ప్రణాళిక భవిష్యత్ దేశ శాస్త్ర సాంకేతిక విజ్ఞాన రంగాల పురోగతిపై ఆశలు రేపుతోందని అన్నారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ జనరల్ మేనేజర్ హన్మంతరెడ్డి మాట్లాడుతూ... సృజనోత్సవ్ వేడుకను ఈ స్థాయిలో ఊహించలేదని ఈ పండుగ వాతావరణం చూస్తుంటే మళ్ళీ చదువుకోవాలని అనిపిస్తోందని తన ఆనందాన్ని వ్యక్తపరిచారు. సృజనోత్సవ్ ముగింపు వేడుకకు అధ్యక్షత వహించిన ప్రియదర్శిని విద్యా సంస్థల అధినేత డా॥ కాటేపల్లి నవీన్‌బాబు మాట్లాడుతూ... రెండున్నర దశాబ్దాలుగా తల్లిదండ్రులు, విద్యార్థుల ఆదరణే తమ విజయ రహస్యమన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన సినీ కథానాయక్ అనన్య నాగళ్ళ మాట్లాడుతూ...తన సొంత జిల్లాలో జరుగుతున్న ఇంత గొప్ప కార్యక్రమంలో పాల్గొనటం గర్వంగా అనిపిస్తోందన్నారు. సినీ గాయని గాయకులు అనిరుథ్, సౌజన్య తనన్య సంగీత విభావరి యువతను అబ్బురపరిచింది. మీనా నృత్యం, ప్రియదర్శిని విద్యార్థినుల నృత్యాలు ప్రాంగణాన్ని ఉర్రూతలూగించాయి. ఈ కార్యక్రమంలో సృజనోత్సవ్ కన్వీనర్ అట్లూరి వెంకటరమణ, కో ఆర్డినేటర్ ఎం శివకుమార్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ బి గోపాల్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్స్ వి రామారావు, ఎం వెంకటేశ్వరరావు, నృత్య శిక్షకుడు ఆర్ఎన్ ప్రసాద్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# జిల్లాకు ప్రభుత్వ జనరల్ యూనివర్శిటి ఏర్పాటు చేయాలి

## పెండింగ్‌లో ఉన్న మెస్‌బిల్లులు విడుదల చేయాలి డిప్యూటీ సిఎం భట్టికి వినతి



చింతకాని, జనవరి 27, ప్రభాతవార్త: జిల్లాలో యూనివర్శిటీ ఏర్పాటు కోసం దశాబ్ద కాలంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి మొదలుకుని స్వరాష్ట్రం వరకు ఖమ్మం కేంద్రంగా జనరల్ యూనివర్శిటీ ఏర్పాటు చేయాలని, పెండింగ్‌లో ఉన్న మెస్ కాస్మోటిక్ ఛార్జీలు, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని కోరుతూ పిడిఎస్‌యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్కకు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు తెలంగాణరాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆజాద్, ఖమ్మం జిల్లా కార్యదరిశ వెంకటేష్‌తో పాల్గొని మాట్లాడుతూ జిల్లాకు యూనివర్శిటీ కేటాయించాలని వివిధ రూపాలలో విద్యార్థి, ప్రజా సంఘాలు ఆందోళన చేస్తున్నా గత ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. ఖమ్మం జిల్లా అభివృద్ధి కోసం విద్యారంగ బలోపేతం కోసం అన్ని రకాల సౌకర్యాలు, సదుపాయాలు మన జిల్లాలో ఉన్నాయని యుజిసి నిబంధన ప్రకారం యూనివర్శిటీ ఏర్పాటుకు 200 కాలేజిల కంటే తక్కువ ఉండాలని, కాని కాకతీయ యూనివర్శిటీలో సుమారు 450కి పైగా ఉన్నాయని వారు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 146 డిగ్రి, 26 పిజి, 10 బిఇడి, 4 లైట్, 1 లా కళాశాల ఉండగా వీటిలో సుమారు 90వేలకు పైగా విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం ఉమ్మడి ఖమ్మం జిల్లా కాకతీయ యూనివర్శిటీ పరిధిలో ఉన్నది వరంగల్ కేంద్రంలో యూనివర్శిటీ పని చేస్తుందన్నారు. ఖమ్మం కేంద్రంలో జనరల్ యూనివర్శిటీ డిమాండ్ చాలా కాలంగా ఉందని, నాటినుండి నేటి వరకు ముఖ్యమంత్రులు హామీ ఇచ్చి ఉన్నారని అన్నారు. యూనివర్శిటీ నెలకొల్పడం కోసం అన్ని రకాల అవకాశాలు కూడా ఉన్నాయి. విద్యార్థుల సంఖ్య విద్యాలయాల సంఖ్య కూడా సరిపడా ఉన్న ఖమ్మం జిల్లా కేంద్రంలో యూనివర్శిటీ ఉంటే అన్ని కళాశాలపై పర్యవేక్షణ, కార్యనిర్వాహణ, అవకతవకలు అడ్డు వేసేందుకు విద్యార్థుల భవిష్యత్ తీర్చి దిద్దేందుకు ఉపయోగకరమని, ఖమ్మం జిల్లా అభివృద్ధి పథంలో సాగేందుకు ఉపయోగ పడుతుందని, జిల్లా విద్యారంగ అభివృద్ధి కోసం ఖమ్మం జిల్లాలో యూనివర్శిటీ ఏర్పాటుకు కృషి చేయాలని వారు కోరారు. పెండింగ్‌లో ఉన్న మెస్ కాస్మోటిక్ ఛార్జీలు, స్కాలర్‌షిప్ రీయింబర్స్‌మెంట్ ఛార్జీలు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు ఖమ్మం జిల్లా నాయకులు కరుణ్, సందీప్, శ్రీకాంత్, పృద్వి, ప్రసాద్, సందీప్, శ్రీను, భరత్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.




# డీసీసీబీ చైర్మన్ పదవిని తుపాకుల యలగొండ స్వామికి ఇవ్వాలి... బీసీ సంఘాలు డిమాండ్



ముదిగొండ,జనవరి 27, ప్రభాతవార్త : ముదిగొండ మండలంలోని వనంవారి కిష్టాపురం గ్రామానికి చెందిన తుపాకుల యలగొండ స్వామి ఒక సామాన్య బీసీ (రజక) కులంలో పుట్టి మండలంలో అనేక సంక్షేమ కార్యక్రమాలకు ఆర్థిక చేయూతను ఇవ్వటమే కాక అనారోగ్యంతో ఉన్నటువంటి పేదలకు దగ్గరుండి వైద్యాన్ని చేయించి నేనున్నానంటూ వారి కుటుంబాలకు అండగా నిలిచాడు. వారి సొంత గ్రామమైన వనంవారి కృష్టాపురంలోనుమండల ప్రజల మనస్సులలో సముచిత స్థానాన్ని పొందగలిగాడు. 2013వ సంవత్సరంన గ్రామ పంచాయితీ ఎలక్షన్ నందు సర్పంచ్‌గా పోటీ చేసి ప్రజల ఆశీర్వాదాన్ని పొంది ఘన విజయం సాధించాడు. అప్పటి నుండి మండల, గ్రామ ప్రజల మనస్సును గెలుచుకొని అనేక సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొని తనదైన శైలిలోఅనేక కార్యక్రమాలకు పునాదులు వేశారు. 2018 గ్రామపంచాయితీ ఎన్నికలలో మహిళా రిజర్వేషన్ కావడంతో యలగొండ సతీమణి రమాదేవిను గ్రామ పంచాయితీ బరిలో నిలబెట్టి భారీ మెజార్టీతో గెలిపించాడు. 2020లో ముదిగొండ సొసైటీ ఎన్నికలు రావడంతో సొసైటీ డైరెక్టర్‌గా పోటీ చేసి ఘన విజయం పొందాడు. ఆ సందర్భంలో చైర్మన్ పదవి ఎవరికి ఇవ్వాలని అధిష్ఠానం ఆలోచనలో పడగా తుపాకుల యల్లగొండ స్వామి పేరు అనూహ్యంగా తెర మీదికి వచ్చింది. మానవతావాది, సేవా దృక్పథం, మండల ప్రజల మనసును పొందిన వ్యక్తిగా గుర్తించి చైర్మన్ పదవికి అన్ని విధాల అర్హతలు ఉన్న వ్యక్తిగా గుర్తించి చైర్మన్ పదవిని తగ్గించుకున్న తుమ్మల ప్రధాన అనుచరుడుగా గుర్తింపు. తుపాకుల యలగొండ స్వామి తుమ్మల ప్రధాన అనుచరుడుగా మండల, జిల్లా స్థాయిలో గుర్తింపు పొంది తుమ్మల అడుగులో అడుగు వేసుకుంటూ తుమ్మల బాటలోనే సేవా కార్యక్రమాలు చేపడుతూ తనకంటూ ఒక స్థానాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. ఇటీవల రాజకీయ పరిణామాల వల్ల బీఆర్ఎస్ పార్టీ నుండి తుమ్మల కాంగ్రెస్ పార్టీలో చేరటంతో యల్లగొండ స్వామి కూడా తన గురువు బాటలోనే తమ వందలాది అనుచరులతో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నాడు. తన సొంత నియోజకవర్గం మధిర కాంగ్రెస్ అభ్యర్థి భట్టి విక్రమార్క గెలువు కోసం శ్రమించాడు. మెజార్టీలో ముదిగొండ మండలం 2వ స్థానంలో నిలిచింది. అంతే కాకుండా తన గురువు తుమ్మల నాగేశ్వరరావు అడుగులో అడుగు వేసి తుమ్మల గెలుపులో కూడా పాలుపంచుకోగలిగాడు.

**– బీసీలకు అన్యాయం చేయొద్దు.... బీసీలకే డీసీసీబీ చైర్మన్ ఇవ్వాలి...**




సేవా భావం కలిగినటు వంటి తుపాకుల యలగొండ స్వామి కె ఖమ్మం డీసీసీబీ చైర్మన్ పదవిని ఇవ్వాలని ఖమ్మం బీసీ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఖమ్మం జిల్లాలో పేరు పొందిన టువంటి తుపాకుల యలగొండ అన్ని విధాల చైర్మన్ పదవికి అర్హుడని మండల ప్రజలు కోరుతున్నారు.

# సార్ కాదు ... "అన్న" అని సంభోదించండి

**క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే జారె**

దమ్మపేట ఏజెన్సీ, , ప్రభాతవార్త: సార్ కాదు నేను మీ వాడినే గతంలో మాదిరిగానే నన్ను అన్న అని సంభోదించాలని యాదవ సంఘ క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. శనివారం దమ్మపేట రైతు వేదికలో యాదవ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరణను జారె ఆవిష్కరించారు. రైతు వేదికలో నిర్వహించిన మండల యాదవ సంఘం అధ్యక్షులు జోనుబోయిన శ్రీను ఆధ్వర్యంలో యాదవ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ గత ప్రభుత్వం యాదవులను మోసం చేసిందని, ఒక విడత మాత్రమే గొర్రెలు ఇచ్చి రెండవ విడత గ్రొరెల యూనిట్‌కు డిడి కట్టించుకొని ఇవ్వకుండా, అలాగే కట్టిన డబ్బును వెనక్కి ఇవ్వకుండా యాదవులను నట్టేట ముంచిందని, కట్టిన డబ్బులను ప్రభుత్వం తిరిగి ఇచ్చే విధంగా కృషి చేస్తానని యాదవులకు మాటిచ్చారు. నియోజకవర్గంలో యాదవ కమ్యూనిటీ హాల్ నిర్మించేందుకు కృషి చేస్తానని అన్నారు. యాదవులు మేధా శక్తి కల వారని యాదవులు ఉన్నత శిఖరాన్ని అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ సంఘం ఉపాధ్యక్షులు మచ్చా శ్రీనివాస్ యాదవ్, టిపిసిసి సభ్యులు నాగ సీతారామ యాదవ్, జిల్లా యాదవ సంఘం అధ్యక్షుల పరమేష్ యాదవ్, సత్తుపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ దొడ్డాకుల గోపాలరావు, నూనె శ్రీనివాసరావు, రామారి వేణుగోపాల్‌రావు, చక్రాల మల్లేశ్వరరావు, గొల్ల గోపి కృష్ణ యాదవ్, కాంగ్రెస్ నాయకులు చామర్తి గోపిశాస్త్రి, చిన్నశెట్టి యుగేంధర్, తక్కిరాల రమేష్ తదితరులు పాల్గొన్నారు



# ప్రతి విద్యార్థి ఓ శాస్త్రవేత్తలా ఎదగాలి: మున్సిపల్ కమిషనర్ రాజు

మరిపెడ,జనవరి27,ప్రభాతవార్త ప్రతి విద్యార్థి సైన్స్‌పై మక్కువ చూపి సామాజిక శాస్త్రవేత్తలా ఎదగాలని మరిపెడ మున్సిపల్ కమిషనర్ రాజు అన్నారు. శనివారం మున్సిపాలిటీ కేంద్రంలోని కనకదుర్గ ఫంక్షన్ హాలులో జనవిజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు భయగాని రామ్మోహన్ అధ్యక్షతన మండలస్థాయి చెకుముకి పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో గెలుపొందిన వారికి ప్రముఖ వ్యాపారవేత్త దారం నాగేశ్వర్‌రావు చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. 1700మంది పరీక్షకు హాజరుకాగా 72మందిని జిల్లాస్థాయి చెకుముకి పోటీలకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల్లో ఉన్న భయాన్ని పోగొట్టడానికి చెకుముకి పోటీలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. భవిష్యత్తు ప్రణాళికలు ఎంచుకొని ముందుకెళ్లాలని సూచించారు. శాస్త్రీయ దృక్పధాన్ని కలిగి ఉండాలన్నారు. విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీసి అత్యంత సమర్థంగా ఉపయోగించుకున్నప్పుడే ఉన్నత శిఖరాలను అదిరోహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంపల్లి దయానంద్, మరిపెడ తహశీల్దారు డి.సైదులు, వి.శ్రీనివాస్, ఎస్సై ఎస్.కె తాహెర్‌బాబా, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వి.శ్రీనివాసరావు, జేపి రామారావు, సీతారాంపురం పాఠశాల హెచ్.ఎం రామచంద్రు, ఎస్.కె సుభాని, వెంకన్న, జనార్ధన్, మంగు, రాము, రాజకుమారి తదితరులు పాల్గొన్నారు. -



# మూఢనమ్మకాల నిర్మూలనే లక్ష్యంగా జనవిజ్ఞానవేధిక

గార్ల, జనవరి27 ప్రభాతవార్త: సమాజంలో మూఢనమ్మకాల భ్రమల నుండి విముక్తి కలిగిస్తు వాటి నిర్మూలనయే లక్ష్యంగా జనవిజ్ఞాన వేదిక కృషి చేస్తుందని జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయులు పొట్ల నాగేశ్వరావు, జనవిజ్ఞాన వేధిక మండల అధ్యక్షులు ఉపాధ్యాయులు మాచర్ల సుందర్‌కుమార్ అన్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండలంలోని 15ఉన్నత పాఠశాలలోని పాల్గొన్న 45మంది 8వ, 9వ, 10వ తరగతి విద్యార్థులకు మండల స్థాయి చెక్‌ముఖి టాలెంట్ టెస్ట్‌ను అధ్యక్షులు మాచర్ల సుందర్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతు విద్యార్థులలో అంతర్గతంగా దాగి ఉన్న నైపుణ్యాలు, సృజనాత్మకతలను వెలికితీయాలనే ముఖ్య ఉద్దేశ్యమన్నారు. గణితం, సామాన్యశాస్త్రంలో లెక్కల్ సమస్యలను సాధించడంలో మెలుకవలు, విజ్ఞానం పెంపొందించుటకు చెక్‌ముఖీ టాలెంట్ టెస్ట్ ఎంతగానో దోహదపడుతుందని సూచించారు. అనంతరం తెలుగుమీడియంలో మొదటి స్థానంలో గిరిజన ఆశ్రమపాఠశాల, ద్వితీయ స్థానంలో మద్దివంచ పాఠశాల, ఇంగ్లీష్ మీడియంలో ఆశ్రమపాఠశాల, ద్వితీయ స్థానంలో ముల్కనూరు పాఠశాల, మొదటి స్థానంలో నిర్మలాహైస్కూల్, ద్వితీయ స్థానంలో సమత హైస్కూల్ విద్యార్థులు నిలవగా బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో జనవిజ్ఞాన వేధిక గౌరవ అధ్యక్షులు ఎడ్ల అప్పయ్య, మండల కన్వీనర్ షరీఫ్, గణితం, సైన్స్ ఉపాధ్యాయులు సురేందర్‌రెడ్డి, చింతనిప్పు రమేష్, శీలంశెట్టి వెంకటేశ్వర్లు, మంగయ్య, శివ, వీరభద్రం, రజిత, రవి, రంగారావు, వివిధ పాఠశాలల విద్యార్థులు, తదితరులున్నారు.



# బహుజన సమాజ్‌పార్టి మండల నూతన కమిటి ఏకగ్రీవం

గార్ల, జనవరి27 ప్రభాతవార్త: మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన బహుజన సమాజ్‌పార్టి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు అజ్మీర వెంకన్న ముఖ్య అతిధిగా పాల్గొని ఆయన అధ్యక్షన మండల నూతన కమిటిని ఏకగ్రీవం చేశారు. మండల అధ్యక్షులుగా మాళోత్ సుధాకర్, ఉపాధ్యక్షులుగా మొగిలిశ్రీను, ప్రధాన కార్యదర్శిగా బాణోత్ దీప్లా, కార్యదర్శిగా శ్రీనివాసరావు,లను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈసందర్భంగా బాదావత్ ప్రతాప్ మాట్లాడుతు బిఎస్పీ ఆశయాలు, లక్ష్యాలను చూసి యువత పార్టివైపుకు మొగ్గుచూపుతున్నారన్నారు. యువతరంలో మార్పు రావడం సంతోషంగా ఉందని, యువత రాజకీయాల వైపు మొగ్గుచూపి ప్రజల సమస్యల పరిష్కారం దిశగా ప్రగతిపథం వైపు నడిపేందుకు కృషి చేయాలన్నారు. మండల పరిధి గ్రామాలలో పార్టిని మరింత బలోపేతం చేస్తు రానున్న పార్లమెంటు, స్థానిక ఎన్నికలలో బహుజన సమాజ్‌పార్టి సత్తాచాటుతామని నూతనంగా ఎన్నికైన కమిటి అన్నారు. మాపై నమ్మకం ఉంచి ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతు పార్టి బలోపేతానికి మావంతు కృషి సల్పుతామన్నారు.

## చెకుముకి పరీక్ష ఫలితాలు విడుదల

కురవి,జనవరి27,ప్రభాతవార్త జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ పరీక్షల్లో మండలస్థాయి నుండి జిల్లాస్థాయికి ఎంపికైయ్యారు. జిల్లాస్థాయికి ఎంపిక కాబడిన వారిలో ఇంగ్లీష్ మీడియం నుండి నేరడ మోడల్‌స్కూల్ విద్యార్థులు జాహ్నవి, మాధవ్, మహేష్, తెలుగుమీడియం నుండి నేరడ కస్తూర్బా బాలికల పాఠశాల నుండి అక్షయ, వసంత, హేమలతలు ఎంపికైయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వహీద్ మాట్లాడుతూ సైన్‌పట్ల ప్రతి విద్యార్థికి అవగాహన ఉండాలన్నారు.




## పిఇడి టీచర్ ఎమ్మెల్యే కావడం అదృష్టం



- దమ్మపేట రూరల్,జనవరి27 ప్రభాతవార్త : ఈ నియోజక వర్గంలో ఎటువంటి ప్రజా సమస్యలు తలెత్తవనే నమ్మకం ప్రజలలో బాగా బలపడింది. ఎందుకంటే ఒక ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయుడు ఎంఎల్ఏ అయ్యాడంటే అతనికి తెలుసు ఎలా ప్రజలను కలవాలి...? ఎలా మాట్లాడాలి...? ఏమి చేయాలో...? వంటి కనీస పరిజ్ఞానం కలిగి ఉంటారని యదవ సంఘం మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చా శ్రీనివాసరావు అన్నారు. యాదవ క్యాలండర్ ఆవిష్కరణకు విచ్చేసిన ఎంఎల్ఏ తో కాసేపు మాట్లాడారు. రాజకీయ, విద్యా, వైద్యా రంగాలలో యాదవులు ముందున్నారని, కాస్తంత వేగాన్ని పెంచుకోగలిగితే మరింత ముందుకు సాగుతామని యాదవులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఐనా వాయిదాలు వేస్తారేమో కానీ ఫిజికల్ టీచర్ మాత్రం వాయిదా వేయరనుకుంటున్నారని ఎంఎల్ఏని ఉద్దేశించి అన్నారు. ఆ విధంగా ప్రజా సమస్యలను వాయిదాలు వేయకుండా పరిష్కరించాలని కోరారు. యాదవులు అన్నిరంగాలలో అభివృద్ది చెందాలని, స్థానిక రాజకీయాలలో క్రియాశీలక రాజకీయ నేతలుగా ఎదగాలని మచ్చా శ్రీనివాసరావు కోరారు. తెలంగాణ ఉద్యమ సమయం నుండి పోరాడుతూనే ఉన్నామని, చట్టసభలలో తమ వ్యాజ్యం వినిపించడానికి మరికొన్ని అవకాశాలు కోసం ఎదురు చూస్తున్నామన్నారు. ఏదైనా సాధించాలంటే ముఖ్యంగా ఐకమత్యం ఎంతో అవసరమన్నారు. సంఘటితంగా పోరాటం చేస్తే దేనినైనా సాధించవచ్చున్నారు. నిరుపేద విద్యార్థులకు ఏదేని విద్యారంగంలో సహాయ సహకారాలు అవసరమైనప్పుడు తనను సంప్రదించాలని కోరారు. యాదవులకు అన్ని సమయాలలో అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

## చెకుముకి పోటీల్లో సత్తా చాటిన షేక్ నసియా టీమ్



దమ్మపేట ఏజెన్సీ, జనవరి 27, ప్రభాతవార్త: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి చెకుముకి పోటీల్లో షేక్ నసియా టీమ్ సత్తా చాటుకుంది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు చకిముఖి టాలెంట్ టెస్ట్‌లో పోటీలో పాల్గొన్నారు. ఈ పోటీల్లో జిల్లా దమ్మపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు షేక్ నసియా, ముక్తేశ్వరి, రాఘాన్వితలు ప్రథమ బహుమతి సాధించగా, ద్వితీయ బహుమతి మల్లారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గెలుపొందారు. గెలు పొందిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యాపక బృంధం అభినందించారు.




# వైరా లయన్స్ కంటి హాస్పిటల్‌కు ఇంటర్నేషనల్ గుర్తింపు

## కదిలొచ్చిన మానవత్వం- కళ్ళల్లో వెలుగులు నింపిన ధాతృత్వం- నిరుపేదలకు అండగా కంటి సేవలు

**వైరా,జనవరి27,ప్రభాతవార్త:**

వైరా లయన్స్ కంటి హాస్పిటల్ పేదలకు, అభాగ్యులకు అండగా ఉంటూ ఎంతోమందికి కంటి వెలుగులు ప్రసాదించిన లయన్స్ ఐ హాస్పిటల్ సేవలకు లయన్స్ ఇంటర్నేషనల్‌లో గుర్తింపు లభించిందని లయన్స్ ఐ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ తెలిపారు. లయన్స్ ఐ హాస్పిల్ 2007లో ఆరంభమైంది. కుతుంబాక కృష్ణమూర్తి ఆధ్వర్యంలో మణుగూరు క్లబ్ వారి సౌజన్యంతో మొదలైన లయన్స్‌క్లబ్ వైరా సభ్యులు సహకారంతో లయన్స్ ఐ హాస్పిటల్ నిరుపేదలకు అండగా ఉంటూ కంటిసేవలను గత 15 సంవత్సరాలుగా అందిస్తుంది. గతంలో కాకినాడ వారి సహకారంతో పది నుంచి 14వేల వరకు కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించారు. 2010 వైరా లయన్స్ ఐ కేర్ విజన్ సెంటర్ ఆరంభించి వైద్య సేవలు ప్రారంభించారు. 2016లో లయన్స్ఐ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ తల్లిదండ్రులైన కాపా గోపాలరావు, ఆదిలక్ష్మి దంపతుల ఉచిత స్థలాన్ని కంటి హాస్పిటల్‌కు ఇచ్చి వారి ధాతృత్వం చాటుకున్నారు. 2018 ఆనాటి గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ ఆధ్వర్యంలో లయన్స్ ఐ కేర్ హాస్పిటల్ ప్రారంభించారు. 200 క్రట్యాక్ట్ నిర్వహిస్తూ ఉన్నారు. విద్యానగర్‌లో ఉన్న హాస్పిటల్‌కు పేషెంట్లకు వైరా బస్టాండ్ నుండి హాస్పిటల్ వరకు ఉచిత వెహికిల్ సౌకర్యం కూడా ఏర్పాటు చేశారు. కంటి హాస్పిటల్ చైర్మన్ మురళీకృష్ణ మాట్లాడుతూ హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ సీనియర్ ఆప్టోమెట్రిస్ట్ వుండ్రు శ్యామ్‌బాబు, డాక్టర్ శ్రీధర్‌గౌడ్, కృష్ణచైతన్య అయేషా ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ నిర్వహిస్తున్నామని





హాస్పిటల్ నందు అడ్వాన్స్ ప్యాకో మిషన్ లేజర్ ద్వారా కంటి శుక్లాలు ఆపరేషన్ నిర్వహిస్తున్నామని కోయకుండా టెరిజియమ్ ఆపరేషన్ పద్ధతిలో చేస్తున్నామని కంటి ఆపరేషన్ తర్వాత వచ్చే పొర పిసివోను లేజర్ ద్వారా తొలగిస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు ప్రత్యేకించి పరీక్షలు నిర్వహిస్తున్నామని జిల్లాలో ఉన్న లయన్స్‌క్లబ్‌ల సహకారంతో పరీక్షలు నిర్వహించి పేషెంట్స్ కూడా వైరా ఐ హాస్పిటల్ పంపిస్తున్నారని మురళీకృష్ణ తెలిపారు. షుగర్ వ్యాధిగ్రస్థులకు డయాబెటిక్ రేటినోపతి నిర్ధారణ రీతిన చెకప్ చేస్తారని ,అనుభవజ్ఞులు అయిన డాక్టర్ బృందంచే సంపూర్ణ కంటి వైద్యం లభిస్తుందన్నారు. అనేక గ్రామాల్లో క్యాంపులు నిర్వహిస్తున్నామని అవసరమైన వారికి వైరా కంటి ఆసుపత్రిలో ఆపరేషన్ నిర్వహిస్తున్నామని తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో నుండి అనేక గ్రామాల నుండి హాస్పిటల్‌కు పేషెంట్లు వస్తున్నారని తెలిపారు. పరీక్షలు నిర్వహించిన అనంతరం నిరుపేదలకు ఉచితంగా కంటి అద్దాలు కూడా అందిస్తున్నామని తెలిపారు. లయన్స్ ఐ కేర్ హాస్పిటల్‌కు ఎల్‌సిఎఫ్ సపోర్టు ఉంటే కార్పొరేట్ స్థాయిలో సేవలందించి రెటినోపతి అడ్వాన్స్ పరీక్షలు కూడా నిర్వహిస్తామని తెలిపారు. అతి తక్కువ ఫీజుతో కంటి ఆపరేషన్లు నిర్వహిస్తున్న లయన్స్ ఐ కేర్ హాస్పిటల్‌కు అరుదైన అవకాశం లభించింది. జనవరి27,28 ముంబై నగరంలో గివ్ కంక్లేవ్‌లో వైరా లయన్స్ కంటి ఆసుపత్రి స్టాల్ ఏర్పాటు చేశారు. 150 లయన్స్ పర్మినెంట్ ప్రాజెక్టులు ప్రదర్శిస్తున్నారు. ముంబైలో జిల్లాలో ఉన్న పర్మినెంట్ ప్రాజెక్ట్ అయిన లయన్స్ ఐ హాస్పిటల్‌కు అరుదైన అవకాశం లభించడంతో స్టాల్ ఏర్పాటుకు అనుమతి లభించడం ఈ రకంగా ఇంటర్నేషనల్ స్థాయిలో హాస్పిటల్ గుర్తింపురావడం పట్లన వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్2 లయన్ నంబూరు మధుసూదన్‌రావు, రీజియన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్‌రావు, జోన్ చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌గౌడ్, లయన్స్ జిల్లా కమిటీ సభ్యులు గజ్జల కృష్ణమూర్తి, నూకల ప్రసాదరావు, నూకల శ్రీనివాసరావు, రీజియన్ మహిళా కోఆర్డినేటర్ మాదినేని సునీత, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూరినత, వనమా విశ్వేశ్వరరావు, మాదినేని దుర్గాప్రసాద్, పుప్పాల అనంతరామయ్య, కొల్లా రాంబాబు, రంగా సత్యనారాయణ, శ్రీధర్, పులి కృష్ణార్జున్‌రావు, కొత్తా వెంకటేశ్వరరావు, రాయపూడి వెంకటేష్, తోటకూర శ్రీకాంత్, గంగవరపు కిషన్‌రాయి, వైరా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేందర్‌రావు, చింతలపూడి వెంకటేశ్వరరావు, చింతోజు నాగేశ్వరరావు, అబ్బూరి రమేష్, గ్రేట్ విజన్ అధ్యక్షులు వుండ్రు వరలక్ష్మి, కొరకొప్పుల దివ్య, ఎఫ్‌డబ్ల్యూసి కోఆర్డినేటర్ కొమ్మినేని భారతి తదితరులు అభినందనలు తెలియజేశారు.

## ఉత్తమ అధికారి అవార్డు అందుకున్న ఎంపిడివో కరుణాకర్‌రెడ్డి

**వైరా,జనవరి27,ప్రభాతవార్త:**



వైరా మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మున్సిపాల్ ఇంచార్జి కమీషనర్ కరుణాకర్‌రెడ్డి ఉత్తమ అధికారిగా ఎంపికై ప్రశంసా పత్రం గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్‌లో జిల్లా కలెక్టర్ గౌతమ్ చేతుల మీదుగా అందుకున్నారు. పరిపాలన విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రజలకు మరింత దగ్గర ఉండి సమస్యలు పరిష్కరిస్తున్న మండల పరిషత్ అధికారి కరుణాకర్‌రెడ్డి అవార్డు తీసుకోవడం పట్ల మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది ఇటు మున్సిపాల్ కార్యాలయ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. నోట్ ఫోటో కలదు

## నిరంతర శ్రమకు గుర్తింపే ఎంపీడీవోకు అవార్డు



**కారేపలి, జనవరి 27, ప్రభాతవార్త :**

విధి నిర్వహణలో అలసత్వం వహించకుండా తన పనిని సమర్ధవంతంగా నిర్వహిస్తూ తోటి సిబ్బందిని చైతన్యపరుస్తూ ప్రభుత్వం నిర్దేశించిన పనులను పూర్తి చేస్తూ గ్రామ పంచాయితీలలో హరితహారం కార్యక్రమం విజయవంతం అయ్యేలా చూసి నిరంతరం సేవా దృక్పథంతో పనిచేసి ఎంపీడీవో ఎన్ చంద్రశేఖర్‌కు ఉత్తమ సేవా అవార్డు రిపబ్లిక్ డే సందర్బంగా జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ ద్వారా శనివారం అందుకున్నారు. అదే విధంగా రహదారుల ప్రక్కన ఎవెన్యూ ప్లాంటేషన్ ఏర్పాటు చేయడంతో పాటు వందలాది మొక్కలను నాటే విధంగా ప్రోత్సహిస్తూ చేసిన పనులకు గాను ఎంపీడీవోకు గుర్తింపు లభించింది. దీనికి సంబందించి వివరాలు ఇలా ఉన్నాయి.... కారేపల్లి మండల ఎంపీడీవోగా పనిచేస్తున్న ఎం చంద్రశేఖర్‌కు శుక్రవారం గణతంత్ర దినోత్సవం రోజున జిల్లా కలెక్టర్ విపీ గౌతమ్ ఉత్తమ ఎంపీడీవోగా అవార్డుతో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో పోలీస్ ఫెరేడ్ గ్రౌండ్‌లో జరిగని కార్యక్రమంలో కలెక్టర్ చేతుల మీదుగా ఎంపీడీవోగా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం పట్ల మండలంలోని పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఎంపీడీవోను అభినందించారు.

## చెకుముకి టాలెంట్ టెస్ట్

**కారేపల్లి,జనవరి 27,, ప్రభాతవార్త :**

సైన్స్ పట్ల విద్యార్థులు అవగాహన కలిగి, మూఢ విశ్వాసాలు వదలాలని జనవిజ్ఞాన వేదిక మండల కన్వీనర్ బాలిన వెంకటరెడ్డి శనివారం పేర్కొన్నారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ఉన్న 8,9,10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గెలుపొందిన విజేతలకు స్దానిక వైద్యులు సామినేని రాఘవులు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్బంగా జేవీవీ కన్వీనర్ వెంకటరెడ్డి మాట్లాడుతూ.... సాంకేతిక పరిజ్ఞానం విస్తృతంగా పెరుగుతున్న నేటి సమాజంలో సైన్స్ పట్ల మక్కువ పెంచుకొని అసాధ్యాలను సుసాధ్యం చేసుకోవాలన్నారు. మూఢవిశ్వాసాలపై గ్రామాలలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఈతరం విద్యార్థుల పైన ఉందన్నారు. సైన్స్ పట్ల పూర్తి అవగాహణ కలిగి ఉంటేనే మూఢ విశ్వాసాలను పారద్రోల వచ్చున్నారు. అనంత విశ్వంలో ఏ వ ఖ ం ద ో తెలుసుకోగలిగిన మేదో సంపత్తి ప్రస్తుతం ఉందని, ఈ కాలంలో సైతం అనేక



చోట్ల మూడో విశ్వాసాలు రాజ్యమేలడం చిందించాల్సిన విషయమన్నారు. వీటిని అంతం చేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కాగా చెకుముకి టాలెంట్ టెస్ట్ ఆంగ్ల మాధ్యమంలో మొదటి బహుమతి కారేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ద్వితీయ బహుమతి తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల, తృతీయ బహుమతి తెలంగాణ ఆదర్శ పాఠశాల, తెలుగు మాధ్యమంలో మొదటి బహుమతి బాజుమల్లాయిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ద్వితీయ బహుమతి కారేపల్లి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, తృతీయ బహుమతి కారేపల్లి జిల్లా పరిషత్ పాఠశాల గెలుపొందాయి. ప్రైవేట్ పాఠశాలల్లో మొదటి బహుమతిని మాదారం గ్రామంలోని జేడీఏవి పాఠశాల, ద్వితీయ బహుమతి నిర్మల హైస్కూల్ గెలుచుకున్నారు. గెలుపొందిన వారందరికీ స్దానిక వైద్యులు సామినేని రాఘవులు చేతుల మీదుగా బహుమతులు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లక్ష్మీ తిరుపతమ్మ స్వాములకు బియ్యం వితరణ

**కారేపల్లి, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని భీక్యాతండాలో శ్రీలోఈ్మ తరుపతమ్మ సమేత గోపయ్య ఆలయంలో మాల ధరించిన శ్రీలక్ష్మీ తిరుపతమ్మ తల్లి స్వాములకు బిక్ష కోసం శనివారం బీఆర్ఎస్ నాయకులు అజ్మీరా వీరన్న 25కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్బంగా వీరన్న మాట్లాడుతూ... శ్రీలక్ష్మీ తిరుపతమ్మ స్వాములకు బిక్ష కోసం బియ్యం అందించడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య, స్వాములు మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## 31న ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

**కామేపల్లి,జనవరి 27, ప్రభాతవార్త :**

కామేపల్లి మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంను ఎంపీపీ బానోతు సునీత అధ్యక్షతన ఈ నెల 31న మధ్యాహ్నం 2:30గంటలకు మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కుడుముల విజయభాస్కర్‌రెడ్డి శనివారం తెలిపారు. ఈ సమావేశంలో అన్ని ప్రభుత్వ శాఖల పనితీరును సమీక్షించటంతో పాటు ప్రగతి నివేదికలను పరిశీలించడం జరుగుతుందన్నారు. మండల పరిధిలోని జడ్పీటీసీ, కో ఆప్షన్ మెంబర్, ఎంపీటీసీలు, సర్పంచులు సకాలంలో పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. మండల స్ధాయి అదికారులు అన్ని రకాల నివేదికలతో పాటు ముఖ్యంగా ప్రగతి నివేధికలతో విధిగా హాజరు కావాలని కోరారు. హాజరు కాని వారిపై క్రమశిక్షణ పరమైన చర్యలను తీసుకోవడం జరుగుతుందన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు గ్రాడ్యుయేట్స్ ఓట్లు నమోదు చేసుకోవాలి

**నర్సంపేట, జనవరి 27, ప్రభాతవార్త**

త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయడానికి 2020-21 సంవత్సరానికి డిగ్రీ పూర్తి చేసిన ప్రతి విద్యావంతుడు మరియు గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసిన వారు కూడా ఫిబ్రవరి 6 వరకు కొత్త ఓటుకు నమోదు చేసుకోవాలని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నాగేల్లి వెంకట నారాయణ మరియు ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జ్‌లు గోనె యువరాజు, రాయిడి దుశాంత్ రెడ్డి తెలిపారు.బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పార్టీ ఆధ్వర్యంలో అన్ని వార్డులలో ఉన్న గ్రాడ్యుయేట్లను గుర్తించి నమోదు ప్రక్రియ శనివారం నుంచి పార్టీ కార్యాలయంలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.

# గంగదేవిపాడు సొసైటిని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

## - చైర్మన్ తూము వీరభద్రరావు

*తల్లాడ, జనవరి 27, ప్రభాతవార్త*




గంగదేవిపాడు సొసైటిని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని గంగదేవిపాడు సొసైటి నూతన చైర్మన్ తూము వీరభద్రరావు అన్నారు. శనివారం సొసైటి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ఉన్న సొసైటిను రాజకీయాలకతీతంగా అభివృద్ధికి కృషిచేస్తానని హామి ఇచ్చారు. గంగదేవిపాడు సొసైటీ నుండి గతంలో ఎన్నికైన రాయల శేషగిరిరావు డిసిఎంఎస్ చైర్మన్‌గా కొనసాగు తుండగా డిసిఓ నుండి రాయల శేషగిరిరావుపై అనర్హత వేటు విధిస్తూ ఉత్తర్వులు జారిచేసిన నేపథ్యంలో వైస్ చైర్మన్‌గా ఉన్న తూము వీరభద్రరావును చైర్మన్‌గా బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా సొసైటి కార్యాలయంలో శనివారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం తూము మాట్లాడుతూ తాను రైతు కుటుంబం నుండి రాజకీయాల్లో కొనసాగుతున్నానని, సొసైటీలో రైతులకు ఇబ్బంది లేకుండా అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని హామి ఇచ్చారు. ఈ సందర్భంగా చైర్మన్‌ను సర్పంచ్ తూము శ్రీనివాసరావు, డైరెక్టర్ నాయుడు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ శెట్టిపల్లి లక్ష్మణ్‌రావు, కార్యదర్శి సరికొండ రాకేష్, రాంబాబు, మీరా, తూము లక్ష్మణ్‌రావు, రోశయ్యలు వీరభద్రరావును సన్మానించారు.

# మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ విజయవంతం

## - లక్ష్య టాలెంట్ స్కూల్‌కి ప్రథమ బహుమతి

*పెనుబల్లి, జనవరి 27, ప్రభాతవార్త*




మండల పరిధిలోని జట్పిహెచ్ఎస్ వియం. బంజర నందు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన పెనుబల్లి మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ విజయవంతమైంది. ఈ టెస్ట్‌లో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. సమాజంలోని అంధ విశ్వాసాలను రూపుమాపి విద్యార్థులను చైతన్యవంతులుగా తీర్చిదిద్దేందుకు జన విజ్ఞాన వేదిక ఎంతో కృషిచేస్తుందని ఈ సందర్భంగా వివి. రామారావు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల నుండి తెలుగు మీడియం విభాగంలో లక్ష్య టాలెంట్ స్కూల్‌కి ప్రథమ బహుమతి లభించింది. లక్ష్య స్కూల్‌కు చెందిన ఇ. ప్రేమ్‌చంద్ (10వ తరగతి), బి. శాంతన్ (9వ తరగతి), డి. నాగభార్గవ్ (8వ తరగతి) మండల స్థాయి ప్రథమ బహుమతిని గెలుచుకున్నారు. వీరంతా త్వరలో జరిగే జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌కు హాజరవ్వాలని వి. నాగేశ్వరరావు తెలిపారు. చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో లక్ష్య స్కూల్ మండల ఫస్ట్ రావడం పట్ల కరస్పాండెంట్ పాలగాని ఈశ్వర్ హర్షం వ్యక్తం చేశారు. వీరిని ఈ సందర్భంగా సైన్స్ ఉపాధ్యాయురాలు అరుణ, వెంకట్, తిరుపతిరావు, ఇతర ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జి. వీరస్వామి, వి. సోమ్లా నాయక్, కెవిఎస్. రాజు, బి. రామారావు, ఎస్. పుల్లారావు, ఎల్. బంగారం, నరసింహానాయక్, సిహెచ్. సత్యనారాయణ, ఈశ్వర్, మల్లేశ్వరి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# కిష్టారం సమస్యలు పరిష్కరించాలి

## సింగరేణి జిఎంను గ్రామస్థులు

*సత్తుపల్లి, జనవరి 27, ప్రభాతవార్త :*



సత్తుపల్లి మండల పరిధిలోగల కిష్టారంగ్రామంలో నెలకొన్న సమస్యలు బీటి రోడ్లు, అంతర్గత రోడ్లు, అంబేద్కర్ నగర్ హైవే పక్కన డ్రైనేజీ నిర్మాణం, ఓసీలో బాంబ్ బ్లాస్టింగ్‌వల్ల కలిగే కాలుష్య నిర్మూలించాలని కోరుతూ కొత్తగూడెం సింగరేణి జనరల్ మేనేజర్ షాలెం రాజును శనివారం గ్రామ పెద్దలు కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ సమస్యలతో పాటు కిష్టారం జిల్లా పరిషత్ పాఠశాలలో పిల్లలకు సరైన మౌలిక వసతులు లేక నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. త్రాగునీరు, టాయిలెట్లు సరిగ్గా లేక, క్లాస్‌రూమ్‌లపై ఉన్న రేకులు పూర్తిగా పగిలిపోయి ఉండటం వల్ల విద్యార్థులు చదువుకోవడానికి ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా పాఠశాలరూమ్‌లకు ఉన్న పై కప్పులు తొలగించి తక్షణమే స్లాబ్‌లు వేయాలని కోరారు. అలాగే లోతట్టులో ఉన్న పాఠశాల క్రీడా ప్రాంగణానికి మట్టి తోలించి లెవల్ చేయించాలని, పాఠశాలో కోతుల బెడద ఎక్కువైందని, పాఠశాల చుట్టూ ప్రహరీ నిర్మించాలని అట్టి గోడపై సోలార్ ఫెన్సింగ్ నిర్మించాలని వివరించారు. అలాగే చెరువు కట్ట మీద నుండి గ్రామానికి వెళ్లడానికి బీటి రోడ్డు వేయాలని, అంతర్గత రోడ్లన్నీ కూడా సిసి రోడ్లుగా నిర్మించాలని కోరారు. ఈ సందర్భంగా జిఎం షాలెం రాజు స్పందిస్తూ తక్షణమే సమస్యలు పరిష్కారం చేయాలని పీవో నర్సింహారావుకు తెలిపారు. గ్రామ పెద్దలు ఉడతనేని అప్పారావు, కిష్టారం సొసైటీ అధ్యక్షులు మామిడిపల్లి కృష్ణయ్య, సర్పంచ్ చెట్టుమాల రేణుకా ఈశ్వర్, నరుకుళ్ళ శేషగిరిరావు, ఉపసర్పంచ్ కొలపనేని ధనుంజయ్, కుడిమెల అప్పారావు, గూడూరి రమణయ్య, రావి నాగేశ్వరరావులు, పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం విజయవంతం

*సత్తుపల్లి, జనవరి 27, ప్రభాతవార్త :*



సింగరేణి పరిసర ప్రాంత గ్రామాల్లోని ప్రజల ఆరోగ్యాలు, మౌలిక సౌకర్యాల కల్పనలో భాగంగా కొత్తగూడెం సింగరేణి ఏరియా జిఎం షాలెం రాజు ఆదేశాల మేరకు మండల పరిధిలోని కిష్టారం గ్రామ అంబేద్కర్ నగర్‌లో శనివారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ప్రాజెక్టు అధికారి ఎంవి. నర్సింహారావు ప్రారంభించగా, శిబిరానికి వివిధ రకాల వ్యాధులతో వచ్చినటువంటి ప్రజలను సింగరేణి డా. డి. శిరీష వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కిష్టారం సర్పంచ్ చెట్టుమాల రేణుకా ఈశ్వర్, ఎంపిటిసి పాలకుర్తి సునీత రాజు, సంక్షేమాధికారి విజయ్ సంధీప్, వైద్య బృందం మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.




# ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలను సత్వరమే భర్తీ చేయాలి



*తల్లాడ, జనవరి 27, ప్రభాతవార్త*

జిల్లా గెజిటెట్ హెడ్మాస్టర్ల సంఘం కాంపెయిన్‌లో భాగంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఆర్. వీరాస్వామి, జనరల్ సెక్రటరీ బి. నాగేశ్వరరావు తల్లాడ జట్పీహెచ్ఎస్ పాఠశాలను శనివారం సందర్శించి, సమస్యలు తెలుసుకున్నారు. సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరత ఉందని, కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని ప్రభుత్వం సత్వరమే ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. పాఠశాలలకు రావాల్సిన స్కూల్ గ్రాంట్‌ను వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ దామోదర ప్రసాద్, జట్పిహెచ్ఎస్ తల్లాడ హెచ్ఎం పి. ప్రసూన, వైరా ఎంఈఓ కె. వెంకటేశ్వర్లు, ఏ. జోజప్పు, ఏ. రమేష్, జి. రూస్సీ రాణి తదితరులు పాల్గొన్నారు.

# చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో కుర్నవల్లి విద్యార్థినుల ప్రతిభ



*తల్లాడ, జనవరి 27, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తల్లాడ ఉన్నత పాఠశాల నందు శనివారం నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో మండల పరిధిలోని కుర్నవల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. బి. జ్యోత్స్న (8వ తరగతి), వై. ఉమాశ్రీ (10వ తరగతి)లు మొదటి బహుమతి సాధించారు. వీరిని ప్రధానోపాధ్యాయురాలు రూస్సీరాణి, ఉపాధ్యాయులు దగ్గుల కమలాకర్‌రెడ్డి, ఉంగరాల వెంకటేశ్వర్లు అభినందించారు.

# కల్లూరులో మండల స్థాయి చెకుముకి పోటీలు



*కల్లూరు, జనవరి 27, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌కు మండలంలోని 8, 9, 10వ తరగతి విద్యార్థులు హాజరయ్యారు. మధ్యాహ్నం గం. 2.00ల సమయంలో వివిధ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమక్షంలో మండల విద్యాశాఖ అధికారి దామోదర ప్రసాద్ ప్రశ్నాపత్రాలు ఓపెన్ చేసి, శాస్త్రీయ విజ్ఞానం యొక్క ఆవశ్యకతను వివరించారు. అనంతరం జరిగిన బహుమతి ప్రధానోత్సవంలో జెడ్పిహెచ్ఎస్ పాఠశాల హెచ్ఎం నివేదిత మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి విషయంను శాస్త్రీయ పద్ధతిలో పరిశీలించి అవగాహన చేసుకోవాలని తెలిపారు. మండల యూటిఎఫ్ మండల కార్యదర్శి కె. విజయ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల యొక్క శాస్త్రీయ విజ్ఞానంపై చెకుముకి టాలెంట్ టెస్ట్ ఎంతో దోహదపడుతుందన్నారు. అదే విధంగా టెస్ట్‌లో బహుమతులు అందజేస్తున్న లయన్స్ క్లబ్ వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

# 'పోలీసు స్టేషన్' నుంచి ధ్యాన మందిరానికి చేరిన 'భక్తరామదాసు విగ్రహం'

## -27ఏళ్ళుగా పోలీసు స్టేషన్‌కే పరిమితమైన భక్తరామదాసు రాతి విగ్రహం
## -భక్తరామదాసు జయంతి ఉత్సవాల్లో విగ్రహం ప్రతిష్టాపన చేయాలని వినతి





**నేలకొండపల్లి, జనవరి 27 ప్రభాతవార్త:** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం నిర్మాత, పరమ భక్తాగ్రేసరుడు, ప్రముఖ వాగ్గేయకారుడైన భక్తరామదాసు (కంచర్ల గోపన్న) రాతి విగ్రహంను స్థానికులు కనుగొన్నారు. దాదాపు 27 ఏళ్ళుగా ఇక్కడి పోలీసు స్టేషన్ ఆవరణలో గల మర్రిచెట్టు తొర్రలో భక్తరామదాసు విగ్రహం ఉంది. ఇన్నేళ్ళు ఈ విగ్రహంను ఎవ్వరు పట్టించుకోలేదు. ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ చెట్టు తొర్రలో ఉంది. ఈ విగ్రహంను చూచిన స్థానిక యువకుడు పసుమర్తి శ్రీనివాస్ తెలంగాణ చరిత్రకారుల బృందం కన్వీనర్ రామోజు హరగోపాల్, కోకన్వీనర్ కట్టా శ్రీనివాస్‌కు సమాచారం ఇవ్వగా ఈ విగ్రహంను పరిశీలించిన వారు ఇది భక్తరామదాసు విగ్రహం అని తెల్చి చెప్పారు. గోసెపోసి కట్టిన దోవతి, పైబట్ట లేకుండా అర్ధనగ్నంగా, అంజలి ముద్రతో మొనకిందికి పెట్టిన కత్తి, మీసాలు, తల వెనుక జారుముడి, వేసుకున్న గోష్పాదశిఖతో ఉంది. కుడి,ఎడమ భుజాల పైన శంఖుచక్రాలు ఉండటంతో వైష్ణవ భక్తుడిగా కనిపిస్తోంది. ఈ విగ్రహం రాజోచిత ఆహార్యం లేనందున అక్కన్న, మాదన్నలది కాదని, వారి మేనల్లుడైన భక్తరామదాసు విగ్రహం అని చరిత్రకారులు అభిప్రాయపడ్డారు. నేలకొండపల్లి లోని రావిచెట్టు వద్ద గల పాత పోలీసు స్టేషన్‌ను 1997లో కొత్తగా కట్టిన పోలీసు స్టేషన్‌కు తరలించే సమయంలో పాత పోలీసు స్టేషన్‌లో ఉన్న ఫర్నీచర్‌తో పాటు ప్రస్తుతం భక్తరామదాసు విగ్రహంగా భావిస్తున్న రాతి విగ్రహంను కూడా అప్పట్లో కొత్తగా నిర్మించిన పోలీసు స్టేషన్‌కు తరలించారు. మండల వ్యవస్థ లేని కాలంలో ఈ రాతి విగ్రహం ఎక్కడో త్రవ్వకాలలో స్థానికులకు లభించగా దాన్ని అప్పటి పాత పోలీసు స్టేషన్‌కు అప్పగించి ఉంటారని గ్రామస్తులు చెబుతున్నారు. అయితే, ఇన్నేళ్ళుగా ఈ విగ్రహం ఎవ్వరిదని తేలకపోవడం, ఎవ్వరు పట్టించుకోకపోవడంతో మర్రిచెట్టు తొర్రలోనే ఉండి పోయింది. పోలీసు స్టేషన్ వెనుక మర్రి చెట్టు తొర్రలో ఉన్న భక్తరామదాసు రాతి విగ్రహంను నేలకొండపల్లి ఎస్సై బి.సతీష్ భక్తరామదాసు పదవతరం వారసుడైన కంచర్ల శ్రీనివాసరావుకు అందచేసారు. దీంతో భక్తరామదాసు విగ్రహంను కంచర్ల శ్రీనివాసరావు స్థానిక భక్తరామదాసు ధ్యాన మందిరంకు చేర్చారు. వచ్చే ఫిబ్రవరి రెండవ వారంలో ఇక్కడి భక్తరామదాసు ధ్యాన మందిరం నందు జరుగనున్న భక్తరామదాసు జయంతి ఉత్సవాల సందర్భంగా ఈ విగ్రహంను భక్తరామదాసు ధ్యాన మందిరం నందు ప్రతిష్టాపన చేయాలని భక్తరామదాసు వారసుడు కంచర్ల శ్రీనివాసరావు భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి దేవాలయం అధికారులకు విజ్ఞప్తి చేసారు. ఇక్కడి కొత్త పోలీసు స్టేషన్‌లో భక్తరామదాసు విగ్రహం ఇరవైఏడేళ్ళుగా ఉంటే, మరి పాత పోలీసు స్టేషన్‌లో మరెన్నేళ్ళుగా పడి ఉందో...అనే సందేహాలు కలుగుతోన్నాయి. మొత్తం మీద పోలీసు చెర నుంచి భక్తరామదాసు విగ్రహంకు విముక్తి లభించింది. ఇక్కడి పాత పోలీసు స్టేషన్ నుంచి కొత్త పోలీసు స్టేషన్‌కు, అక్కడి నుంచి భక్తరామదాసు ధ్యాన మందిరంకు శుక్రవారం చేరిన భక్తరామదాసు విగ్రహం పర్యటన కథ గ్రామంలో సర్వత్రా చర్చనీయంగా మారి ంది.




# విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో విద్యాభ్యాసం చేయాలి



**నేలకొండపల్లి, జనవరి 27 ప్రభాతవార్త:** విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో విద్యాభ్యాసం కొనసాగించాలని నేలకొండపల్లి మండల విద్యాశాఖ అధికారి బి.రాములు వెల్లడించారు. నేలకొండపల్లి మండల జనవిజ్ఞాన వేదిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముఖి మండల స్థాయి ప్రతిభా పరీక్షలో విజేతలయిన విద్యార్థులకు శనివారం స్థానిక మండల పరిషత్ మీటింగ్ హాల్ నందు బహుమతులను ఆయన అందచేసారు. ఈ పోటీలలో ఇంగ్లీష్ విభాగంలో ప్రథమ బహుమతి ఆరెగూడెం జెడ్పీఎస్ఎస్ ప్రభుత్వ పాఠశాల, తెలుగు విభాగంలో ప్రథమ బహుమతి పైనంపల్లి జెడ్పీఎస్ఎస్ ప్రభుత్వ పాఠశాల, ప్రయివేట్ పాఠశాలల విభాగంలో ప్రథమ బహుమతి కొత్తకొత్తూరు లోని ఎస్ఎఫ్ఎస్ పాఠశాలల విద్యార్థులు గెలుపొందారు. ఈ సందర్భంగా ఎంఇవో బి.రాములు మాట్లాడుతూ విద్యార్థులు మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా శాస్త్రీయ దృక్పథంను అలవర్చుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్ర మంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి సిహెచ్.భాస్కరరెడ్డి, నేలకొండపల్లి మండల జనవిజ్ఞాన వేదిక అధ్యక్షుడు సుంతరమోని నాగార్జున, జిల్లా బాధ్యులు ఇ.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉత్తమ అవార్డు గ్రహీత లక్ష్మయ్యకు ఘన సన్మానం



**కామేపల్లి, జనవరి 27, ప్రభాతవార్త :** కామేపల్లి మండలం తాళ్ళగూడెం గ్రామానికి చెందిన చాగర్ల లక్ష్మయ్యను శనివారం ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీలో సెక్యూర్టీ గార్డు పని చేస్తున్న చాగర్ల లక్ష్మయ్యకు బెస్ట్ సెక్యూర్టీ గార్డుగా అవార్డును జిల్లా కలెక్టర్ డా॥ ప్రియాంక అలా అందజేశారు. భద్రాద్రి కొత్తగూడెం ఫరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించిన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో ప్రదానం చేయడంతో జిల్లా మార్కెటింగ్ అధికారి ఎంఏ అలీమ్, ఇల్లందు మార్కెటింగ్ కార్యదర్శి పి నిర్మల, గ్రేడ్ 3 కార్యదర్శి ఈ నరేష్, అసిస్టెంట్ మార్కెటింగ్ అదికారి జే నరేందర్, సిబ్బంది అభినందించారు. అనంతరం ఉమ్మడి ఖమ్మం జిల్లా మార్కెట్ కమిటీ ఉద్యోగుల సంఘం పక్షాన శాలువాతో సత్కరించి అభినందించి సత్కరించిన వారిలో జిల్లా అధ్యక్షులు టి కిరణ్‌కుమార్, కార్యదర్శి ఈ నరేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# టేకులతండా పాఠశాలను సందర్శించిన ఏటీడీవో



**కామేపల్లి,జనవరి 27, ప్రభాతవార్త :** టేకులతండా ప్రభుత్వ గిరిజన ప్రాథమిక ఆదర్శ పాఠశాలను వైరా ఏటీడీవో జహీరుద్దీన్ శనివారం సందర్శించారు. పాఠశాల నిర్వహణ, విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల పనితీరును పర్యవేక్షించి సంతృప్తిని వ్యక్తం చేశారు. రికార్డులు, రిజిస్ట్రర్‌లను, విద్యార్థుల ప్రగతి నివేదికలను కూడా పరిశీలించారు. ప్రధానంగా తెలుగు, ఇంగ్లీష్,గణితం సబ్జెక్టులలో సామార్థ్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. క్లీన్ అండ్ గ్రీన్, మొక్కల పెంపకం, మూత్రశాలల వినియోగం, విద్యార్థులు సాధించిన ప్రగతి అంశాలను పరిశీలించారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు పలు సలహాలు, సూచనలు చేశారు. విద్యార్థులు ప్రాథమిక దశ నుండే విద్యారంగలో రాణించి భావి జీవితాన్ని బంగారుమయం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం రాజు, సహ ఉపాధ్యాయులు సపావటన కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# మహాధర్నాను విజయవంతం చేయండి



**నేలకొండపల్లి, జనవరి 27 ప్రభాతవార్త:** నూతన విద్యా విధానాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ పిడిఎస్‌యు ఆధ్వర్యంలో ఫిబ్రవరి 3వ తేదీన డిల్లీలో జరుగనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి జి.మస్తాన్ పిలుపు నిచ్చారు. శనివారం నేలకొండపల్లి నందు పిడిఎస్‌యు మండల కమిటి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు సాగర్, గోపి, రామకృష్ణ, యశ్వంత్, అఖిల్, గోపీనాథ్, అబ్దుల్, గోపిచంద్ తదితరులు పాల్గొన్నారు.

# నెమలిపురితండా పాఠశాల అభివృద్ధికి నేను సైతం

**కామేపల్లి,జనవరి 27, ప్రభాతవార్త :**



కామేపల్లి మండలం నెమలిపురితండా పాఠశాల అవరణం అభివృద్ధికి సపావట్ రవి (డీజే) రూ. 30వేలతో మట్టి తొలకం శనివారం నిర్వహించారు. అంతే కాకుండా గ్రామంలో త్రాగునీటి పైప్ లైన్ లీకేజీలకు మరమ్మత్తులు నిర్వహించి పరిష్కరించారు. దీంతో గ్రామంలో యువకులు, గ్రామస్తులు రవికి శాలువా కప్పి ఘనంగా సన్మానించి సేవలను కొనియాడారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పాఠశాల అభివృద్ధికి , సమస్యల పరిష్కారానికి గ్రామంలో పైప్ లైన్ లీకేజీ పనులు నిర్వహించటం అభినందనీయమన్నారు.

# పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలి

**నర్సంపేట, జనవరి 27, ప్రభాతవార్త** పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ అన్నారు. శనివారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణ కేంద్రంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఎస్ఎఫ్ఐ నాయకులు కార్తీక్ అధ్యక్షత నిర్వహించగా సమావేశంలో ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ హాజరై అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత నాలుగు సంవత్సరాల నుండి 5166 కోట్ల ఫీజు రియంబర్స్ మెంట్స్ స్కాలర్షిప్స్ బకాయి వల్ల విద్యార్థులు అనేక రకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మారుమూల ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాలలో చదువుకునే పేద విద్యార్థులకు సరైన సమయంలో ఫీజు రియంబర్స్ మెంట్ స్కాలర్షిప్స్ రాకపోవడంతో విద్యార్థులు మధ్యలో చదువు యానివేసే పరిస్థితి వచ్చిందన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో విద్యా వ్యవస్థను మొత్తం నాశనం చేసిందని ఆయన అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అయినా విద్యా వ్యవస్థను పట్టించుకుని అభివృద్ధి చేయాలని ఆయన అన్నారు. తక్షణమే పెండింగ్‌లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్ మెంట్ స్కాలర్షిప్‌లను విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. లేనియెడల భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శివ, ఎస్ ప్రవీణ్, కిషోర్, సుమనఖ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రధాన ఆసుపత్రికి అనుసంధానంగా ఆరోగ్యకేంద్రాలు

- నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తిచేయాలి
- కార్పొరేట్ స్థాయిలో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు
- వైద్య సేవలను ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి
- మంచుకొండ శంఖుస్థాపన సభలో మంత్రి తుమ్మల



రఘునాథపాలెం ప్రభాతవార్త, జనవరి 27: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉప కేంద్రాలు నిర్మించి పేదలకు మెరుగైన వైద్యసేవలను అందించడం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్,చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రఘునాథపాలెం మండలం మంచుకొండలో రు.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులకు శనివారం సాయంత్రం శంఖుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ జిల్లా ప్రధాన ఆసుపత్రికి అనుసంధానంగా ఆరోగ్యకేంద్రాలు పనిచేయాలని నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. నిర్దేశించిన గడువులోగా నిర్మాణ పనులు చేపట్టి ఈ ఆరోగ్య ఉపకేంద్రాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎట్టి పరిస్థితుల్లో జాప్యం చేయవద్దని ఇంజనీరింగ్ శాఖ అధికారుల్ని అక్కడికక్కడే ఆదేశించారు. మారుమూల గ్రామీణ ప్రాంతాలు, తండాలు, దళితవాడలు, కోయకాలనీల్లో నివసిస్తున్న నిరుపేదలు జిల్లా ప్రభుత్వం ప్రధాన ఆసుపత్రి తరహాలో నిత్యం ఆరోగ్య ఉపకేంద్రాల్లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచి వైద్యులు, సిబ్బంది స్థానికంగా ఉంటూ సేవలు అందించాలని కోరారు. కార్పొరేట్ స్థాయిలో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడం ద్వారా వైద్య సేవలను ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తొలుత గ్రామంలోని గ్రామస్థులు వివిధ సమస్యలపై మంత్రికి విన్నవించారు. ఈ సభలో సర్పంచ్ వాంకుడోతు విజయదీపక్, తాహశీల్దార్ విల్సన్ లూథర్, యంపిడివో రామకృష్ణ, యంఇవో శ్రీనివాస్, యంవో బాలకృష్ణ, పివో నీలోహిణ, ఎడిఎ శ్రీనివాసరావు, ఇక తానాజీ, ఎఇలు ఆదిత్యరాజు, విశ్వనాథం, యంపిటిసి రాణి జిల్లా నాయకులు మానుకొండ రాధాకిశోర్, గుడిపుడి రామారావు, గుత్తా వెంకటేశ్వరరావు, బానోతు తారాదేవి, తమ్మిన్ని నాగేశ్వరరావు, వాంకుడోతు దీపక్‌నాయక్ పాల్గొన్నారు.



## రాబోయే పార్లమెంట్ ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలి

-సుమతి ఐపీఎస్ (ఎస్ఐబీ)

బూర్గంపహాడ్, ప్రభాతవార్త: బూర్గంపహాడ్ మండలం సారపాక ఐటీసీ గెస్ట్ హౌస్ నందు జిల్లా పోలీసు అధికారులతో డీఐజీ (ఎస్‌బీఐ) సుమతి ఐపీఎస్ సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం నేరుగా హైదరాబాద్ నుండి ఐటీసీ గెస్ట్‌హౌస్‌నకు చేరుకున్న డీఐజీని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ ఐపీఎస్ స్వాగతం పలికారు. అనంతరం సమీక్షా సమావేశంలో పాల్గొన్న డీఐజీ జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ ఐపీఎస్‌ను జిల్లాలోని ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సమావేశంలో పాల్గొన్న అధికారులకు సూచించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పనిచేసే పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు నిషేధిత మావోయిస్టుల కదలికలపై సమాచారాన్ని సేకరిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లా సరిహద్దుల్లో చెక్‌పోస్టులపై ఏర్పాటు చేసి నిరంతరం తనిఖీలు చేపట్టాలని తెలిపారు. సీఆర్‌పీఎఫ్ బలగాలతో సమన్వయం పాటిస్తూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్ఐబీ ఎస్పీ బి.రాజేష్, 81బీన్ సీఆర్పీఎఫ్ కమాండెంట్ మనీష్‌కుమార్‌మీనా, 141 సీఆర్‌పీఎఫ్ కమాండెంట్ రితేష్‌థాకూర్, కొత్తగూడెం ఓఎస్డీ టీ.సాయిమనోహర్, భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్, 151 బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ అయోధ్యసింగ్, డీఎస్పీలు వెంకటేష్, రాఘవేంద్రరావు, రమణమూర్తి, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.





## హైకోర్టు జడ్జిని సన్మానించిన డీఎస్పీ

కొత్తగూడెం లీగల్, జనవరి 27 – ప్రభాతవార్త: జిల్లా కోర్టు ప్రాంగణంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ ఆధ్వర్యంలో శనివారం హైకోర్టు జస్టిస్ ఏనుగుల వెంకట వేణుగోపాల్‌ను సన్మానించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్, మొదటి అదనపు జిల్లా జడ్జి శ్యాంశ్రీ, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి భానుమతి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బత్తుల రామారావు, మొదటి అదనపు జుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ సుచరిత, ఇల్లెందు జడ్జి కీర్తన చంద్రికరెడ్డి, డీఎస్పీ రెహమాన్, వన్‌టౌన్ సీఐ కరుణాకర్, టూటౌన్ సీఐ రమేష్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## కూరాకులపై నెగ్గిన అవిశ్వాసం

- వివి పాలెం సొసైటీలో సమావేశం
- అవిశ్వాసాన్ని ప్రవేశపెట్టిన డైరెక్టర్లు
- గైర్హాజరైన చైర్మన్ మరో డైరెక్టర్
- 30వ తేదీ వరకు ఫలితం నిలిపివేత



రఘునాథపాలెం ప్రభాతవార్త, జనవరి27: రఘునాథపాలెం మండలం వి. వెంకటాయపాలెం సొసైటీ చైర్మన్ కూరాకుల నాగభూషయ్య శనివారం అవిశ్వాసం ప్రవేశపెట్టారు. సొసైటీ పరిధిలోని మొత్త 13మంది డైరెక్టర్లలో 11మంది ఈ సమావేశానికి హాజరయ్యారు. జిల్లా సహకారశాఖ అధికారి ఈ నెల 11వ తేదీన జారీచేసిన నోటీసు ఉత్తర్వులో మొత్తం డైరెక్టర్లు సమావేశానికి హాజరు కావాలని పేర్కొన్నారు. ఈ మేరకు సమావేశానికి హాజరైన వారిలో చైర్మన్‌తో పాటు మరో డైరెక్టర్ గైర్హాజరయ్యారు. మిగిలిన 11మంది డైరెక్టర్లతో కలిపి సమావేశం నిర్వహించి నాగభూషయ్య పై అవిశ్వాస అస్త్రాన్ని ప్రకటిస్తు నిర్ణయం తీసుకున్నారు. చైర్మన్‌తో సహా మరో డైరెక్టర్ హాజరు కాకాపోవడంతో వారిద్దరూ గైర్హాజరు అయినట్లుగా భావిస్తు డైరెక్టర్ల విశ్వాసాన్ని కోల్పోయినట్లుగా నిర్ధారించుకున్నారు దీంతో కూరాకుల న్యాయస్థానాన్ని ఆశ్రయించడానికి ఈ సమావేశానికి రాలేదని తెలుస్తుంది. న్యాయస్థానం నియమనిబంధనల మేరకు ఫలితాన్ని ప్రకటించనప్పటికీ అవిశ్వాసం నెగ్గినట్లుగానే భావిస్తున్నారు. ఉదయం 11 గంటలకు సొసైటీ కార్యాలయంలో డిసివో వి. విజయకుమారి హాజరైన 11మంది డైరెక్టర్లతో సమావేశాన్ని నిర్వహించారు. డిసిసిబి చైర్మన్‌గా విధులు నిర్వహిస్తున్న వివి.పాలెం సొసైటీ చైర్మన్ నాగభూషయ్యపై ప్రవేశపెట్టిన అవిశ్వాసానికి సంబంధించిన వివరాలను కోర్టుకు నివేదించనున్నట్లు ఆమె తెలిపారు. కోర్టు తీర్పుమేరకు అవిశ్వాసానికి సంబంధించిన ఫలితాన్ని ఈ నెల 30వ తేదీ వరకు నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో వైస్‌చైర్మన్ రావెళ్ళ శ్రీనివాసరావు, డైరెక్టర్లు రావూరి సైదుబాబు, చంద్ర మురళీకృష్ణ, బానోతు వెంకన్న, గొర్ల సుగుణ, జోగు అనిత, గుండె ఆదినారాయణ, మొర్రిమేకల నాగేశ్వరరావు, బానోతు రామారావు, గోపగాని ముత్తలింగం, తేజావత్ బావ్‌సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అవిశ్వాసం ప్రకటించిన డైరెక్టర్లు మాట్లాడుతూ డిసిసిబి చైర్మన్ నాగభూషయ్యపై తమకు విశ్వాసం లేదని అందువల్లనే తాము ప్రవేశపెట్టిన అవిశ్వాసం నెగ్గిందని విలేఖర్ల సమావేశంలో వెల్లడించారు. ఈ విలేఖర్ల సమావేశంలో యంపిటిసి యరగర్ల హనుమంతరావు, నాయకులు చావా నారాయణరావు, పుచ్చకాయల వీరభద్రం, పొట్ల వీరేందర్, సంక్రాతి నాగేశ్వరరావు, నల్లమల ఆనంద్, తమ్మిన్ని నాగేశ్వరరావు పాల్గొన్నారు. ముందస్తుగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సొసైటీ కార్యాలయం వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## రాజ్యాంగం ప్రకారం మనం నడుచుకోవాల్సిందే

- జస్టిస్ ఈవీ వేణుగోపాల్

కొత్తగూడెం లీగల్, జనవరి 27 – ప్రభాతవార్త:




కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ఆవరణలో రాజ్యాంగంలోని ఆర్టికల్ 21పై న్యాయ చైతన్య సదస్సు శనివారం జరిగింది. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్‌కుమార్ మక్కడ్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి ఏనుగుల వెంకట వేణుగోపాల్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఐక్యరాజ్యసమితిలోనే మానవ హక్కుల ప్రకటనలకు అనుగుణంగా పౌరుల వ్యక్తిగత స్వేచ్ఛ కల్పిస్తూ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 నిర్దేశిస్తుందని, అయితే ఈ హక్కును హరించే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా జస్టిస్ ఏనుగుల వెంకట వేణుగోపాల్‌ను శాలువతో సత్కరించి మెమోంటోను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జిల్లా జడ్జి పాటిల్ వసంత్, జిల్లా జడ్జి ఎం.శ్యాంశ్రీ, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి భానుమతి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బత్తుల రామారావు, మొదటి అదనపు జుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ సుచరిత, ఇల్లెందు జుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ దేవరపలిలన కీర్తి చంద్రిక రెడ్డి, ప్రధాన కార్యదర్శి రావిలాల రామారావు, సహాయ కార్యదర్శి కాసాని రమేష్, కోశాధికారి సంతోష్‌లాల్ సాహు, వైవై నాయుడు, పిట్టల రామారావు, అత్తులూరి మనోరమ, ఈసీ మెంబర్లు జికే అన్నపూర్ణ, వట్టికొండ సురేష్, బాబు, రేపాక వెంకటరత్నం, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోసాని రాధాకృష్ణమూర్తి, ఏపూరి బాబూరావు, ఏపీపీ వెలగల నాగిరెడ్డి, రావి విజయకుమార్ పాల్గొన్నారు.